
TGTEL/25/A4103

# తెలంగాణవీణ

నిజం నిగ్గు తేల్చుదాం..




epaper.telanganaveena.in | హైదరాబాద్ | ఎడిటర్ : కె. శ్రీనివాస్ | సంపుటి:01 సంచిక:162 గురువారం 28 మే 2026 | పేజీలు : 08 | వెల: రూ. 3/-



# పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం
- ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్న రేవంత్

హైదరాబాద్,మే27తెలంగాణ వీణ):

వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులపై అలర్ట్‌గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అదనపు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. ఇప్పటికే కొనుగోళ్లు పూర్తయిన కేంద్రాల నుంచి టార్పాలిన్లను ఇతర అవసరమైన ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. రైతుల ధాన్యం భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే వాతావరణ కేంద్రం బలమైన ఈదురుగాలుల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు వెంటనే స్పందించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

02



ఆస్పత్రిలో చేరిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు..

## అనారోగ్య సమస్య ఏంటి..?

ఒకపక్క ఇరాన్‌తో యుద్ధం, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తున్న ఈ తరుణంలో ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆస్పత్రిలో చేరడం సంచలనం కలిగిస్తోంది. ఆయనకు ఏమైంది అంటూ అటు ఇజ్రాయెల్ ప్రజలతోపాటు ఇతర దేశాలు కూడా ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఈ అంశంపై ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం స్పందించింది. ఆయనకు తీవ్ర అనారోగ్య సమస్య ఏమీ లేదని వెల్లడించింది. నెతన్యాహు కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం.. ఆయన జెరూసలెంలోని హదస్సా ఈన్ కెరెమ్ మెడికల్ సెంటర్‌లో చికిత్స కోసం వెళ్లారు.అయితే, కేవలం దంతాలకు సంబంధించిన సమస్యతోనే ఆయన బాధపడుతున్నారని, దానికి చికిత్స కోసమే ఆస్పత్రికి వెళ్లారని ప్రధాని కార్యాలయం తెలిపింది. కానీ, అది ఎలాంటి దంతాల సమస్య అని మాత్రం వెల్లడించలేదు.

## మహిళల సంక్షేమం గురించి బీఆర్ఎస్ ఆలోచించలేదు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం జిల్లా, మే 27: తెలంగాణ వీణ




పదేళ్ల పాటు మహిళా సంఘాలు ఎన్ని విజ్ఞప్తులు చేసినా బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. బుధవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ చేస్తున్న ప్రకటనలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల పాటు మహిళా సంఘాలు ఎన్ని విజ్ఞప్తులు చేసినా బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని, చివరకు మహిళల భవిష్యత్తుకు భరోసానిచ్చే 'అభయహస్తం' ప్రాజెక్టును కూడా కాలరాసి పక్కన పడేసిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో మహిళా లోకానికి జరిగిన అన్యాయాన్ని సరిచేస్తూ.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతి, ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా పనిచేస్తోందని.. అందులో భాగంగానే మహిళా వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఆయన ప్రకటించారు.

## తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, మే 27: తెలంగాణ వీణ



తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందొద్దని.. చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు కూడా పాల్గొని, రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను, వర్షాల వల్ల తలెత్తిన పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసినప్పటికీ రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తడిసిన ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే వర్షానికి తడిసిన 9,214 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తక్షణమే బాయిల్డ్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకున్నామని ఆయన వెల్లడించారు.



## తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి: వేముల

నిజామాబాద్,మే27తెలంగాణ వీణ):

అకాల వర్షంతో తడిసిన ధాన్యం కొనగడంతో పాటు, నష్టపోయిన రైతలను ఆదుకోవాలని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి డిమాండ్ చేశారు. సకాలంలో పంటలు కొనుగోలు చేసివుంటే ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. అలవికాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ వాటి అమలులో పూర్తిగా విఫలమైంది. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి రగులుతున్నది. బీఆర్ఎస్‌కు రోజు రోజుకూ ప్రజా మద్దతు పెరుగుతున్న దని మాజీ మంత్రి, ఎమ్మెల్యే అన్నారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్సే గెలుస్తుందని, మళ్లీ కేసీఆ ర్ సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు రైతుబంధు పేరుతో కేసీఆర్ ఎకరానికి రూ. 10వేలు పెట్టుబడి సాయం అందిస్తే, రూ. 12 వేలు ఇస్తామన్న కాంగ్రెస్ సర్కార్ పది వేలు కూడా ఇచ్చే పరిస్థితి లేదని విమర్శించారు.

## కెటిఆర్ సవాల్‌పైనా మరోమారు ఘాటు విమర్శలు


- త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం
- ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి
- జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు
- మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి



హైదరాబాద్,మే27తెలంగాణ వీణ):

రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి అవసరమైన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లాం. 13 చోట్ల స్థలాలు పరిశీలించాం. జీహెచ్ఎంసీలో స్థలం కొరతతో 18వేల ఇళ్లే ఇచ్చాం.

02



## ప్రధాని మోడీతో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

- రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రధానికి సిఎం వినతి
- పలు అంశాలపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ,మే27తెలంగాణ వీణ):

తమిళనాడు ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ఢిల్లీలో తొలిసారి జరుపుతున్న అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సేవతీర్థ్‌లో బుధవారంనాడు కలుసు కున్నారు. ఉభయులూ 25 నిమిషాల సేపు సమావేశమయ్యారు. తమిళనాడు సీఎం విజయ్ బుధవారం ప్రధాని మోదీతో భేటీలో పలు అంశాలు చర్చించారని సమాచారం. తొలుత ఢిల్లీలోని తమిళనాడు భవన్‌కు చేరుకున్న విజయ్.. అనంతరం ప్రధాని కార్యాలయానికి వెళ్లి మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం అయ్యాక ఆయన తొలిసారి ప్రధానితో సమావేశమయ్యారు. దాదాపు 25 నిమిషాలపాటు సాగిన ఈ భేటీలో.. తమిళనాడుకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. తమిళనాడుకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సాయంతో పాటు పలు అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది.

## బిఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి

### పంటల కొనుగోలు లేక దీనావస్థ

- కల్లాల వద్ద దైన్యంగా రైతులు
- వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి
- పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు

హైదరాబాద్,మే27తెలంగాణ వీణ):

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



02

## మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తాం

- సంస్కరణలకు,విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం నాంది
- టిడిపి పుట్టుక, ప్రయాణం ప్రస్థానం అన్నీ అద్భుతాలే
- పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసం
- దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ టిడిపి
- 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం
- మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత
- ఈ మహానాడు మహిళలకు అంకితం ఇస్తున్నాం
- 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు
- మహానాడు మోడల్ మారింది తప్ప.. విధానం మారలే
- వైసిపి హయాంలో అణచివేతలను ఎదుర్కొని నిలబడ్డాం

02



మహానాడు ప్రారంభోపన్యాసంలో టిడిపి అధినేత చంద్రబాబు

అమరావతి,మే27తెలంగాణ వీణ):

విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం పార్టీ నాంది అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యా నించారు. తెలుగుదేశం పుట్టుక, ప్రయాణం, ప్రస్థానం అన్నీ అద్భుతా లేనని... ప్రతి అడుగు సంచలనమేనని పేర్కొన్నారు. బుధవారం మంగళగిరి లోని టీడీపీ కార్యాలయంలో మహానాడు వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. 1875 క్లస్టర్ల వేదికగా ఈసారి మహానాడు జరుగుతోందని సీఎం చంద్రబాబు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

## మహిళల సంక్షేమం గురించి బీఆర్ఎస్ ఆలోచించలేదు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నర ఏళ్ల స్వల్ప కాలంలోనే రికార్డు స్థాయిలో మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రూ. 66 వేల కోట్ల రుణాలను ఇప్పించిన ఘన చరిత్ర ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహిళల క్షేమం, వారి ఆర్థిక పురోభివృద్ధే ధ్యేయంగా ప్రస్తుత ప్రభుత్వం అడుగులు వేస్తుంటే.. బీఆర్ఎస్ నాయకులు మాత్రం ప్రభుత్వం చేసే ప్రతి మంచి కార్యక్రమంపై విషం కక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకుల దిగజారుడు ప్రకటనలు చూస్తుంటే అసహ్యం వేస్తోందని, ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న వారి కుట్రలను, చర్యలను ప్రజాస్వామ్యంలో ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# గ్రంథాలయం ఏర్పాటు కోసం వినతి

**జమ్మికుంట, మే 27, తెలంగాణ వీణ:**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ధర్మారం గ్రామంలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన రియాజ్ తిరిగి వెళుతున్న క్రమంలో కొత్తపల్లి హనుమాన్ జంక్షన్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రంథాలయం ఏర్పాటు కోసం వినతి పత్రాన్ని అందజేశారు. కొత్తపల్లి గ్రామంలో సుమారుగా 20వేల జనాభా ఉంటుందని, ఈ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలైన ధర్మారం, శాయంపేట, రామన్నపల్లి, శ్రీరాములపల్లి గ్రామాలకు ఒక్క కూడలిగా ఉన్న కొత్తపల్లిలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో వివరించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన డాక్టర్ రియాజ్ మూడు నెలల వ్యవధిలో కొత్తపల్లిలో గ్రంథాలయం ఏర్పాటుకు హామీ ఇచ్చినట్లు వారు చెప్పారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కౌన్సిలర్ కుతాడి తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ దేశిని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మహమ్మద్ సలీం పాషా, నాయకులు మారుతి రెడ్డి తదితరులు ఉన్నారు.



## మారేడ్‌పల్లి డబుల్ బెడ్‌రూం ప్రాంగణాన్ని నెంబర్ 1 మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే శ్రీగణేష్

**తెలంగాణ వీణన్యూస్ మే 27:**

మారేడ్‌పల్లి డబుల్ బెడ్‌రూం ప్రాంగణాన్ని బుధవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రాంగణంలోని ఇళ్లకు స్వయంగా వెళ్లి బస్తీ వాసులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ప్రాంగణంలో ఖాళీగా ఉన్న స్థలాలలో ప్రాంగణ వాసుల కోరిక మేరకు బస్తీ దవాఖానా, కమ్యూనిటీ హాల్, మహిళా భవన్, ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తామని, నిధులకు ఎలాంటి లోటు లేదని నిధులు తెచ్చే బాధ్యత పూర్తిగా తనదేనని, అధికారులు ప్రణాళికలను పక్కాగా సిద్ధం చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా, ప్రాంగణంలో తాగునీటి సరఫరా, బోర్లు, డ్రైనేజీ వ్యవస్థను పూర్తి స్థాయిలో మెరుగుపరుచుకుని మారేడ్‌పల్లి డబుల్ బెడ్‌రూం ప్రాంగణాన్ని రాష్ట్రంలోనే నెంబర్ 1 మోడల్ కాలనీగా తీర్చిదిద్దుదాం"లి అని ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ డీసీ డాకూ నాయక్, ఏఈ వరుణ్ దేవ్, పీవో సుధాకర్, ఎమ్మార్వో అసదుల్లా ఖాన్, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, వైష్ణవి యాదవ్, సంతోష్ యాదవ్, గణేష్ టెంపుల్ చైర్మన్ ప్రభాకర్ యాదవ్, శ్యాం సుందర్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఏకో టౌన్ వద్దు ఇండస్ట్రియల్ పార్కే కావాలిషాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని కలిసి ఎకో పార్క్ ప్రతిపాదన విరమించుకోవాలి కోరిన ఎమ్మెల్యే

**(షాద్ నగర్‌తెలంగాణ వీణదినపత్రిక మే 27 )**

నియోజక వర్గంలోని సిద్దాపూర్ గ్రామంలో ఎకో టోన్ ను ఏర్పాటు చేయవద్దని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని కలిసి కోరారు. సిద్దాపూర్ మరియు పరిసర గ్రామాల ప్రజలు ఎకో టోన్ ప్రతిపాదనకు పూర్తిగా వ్యతిరేకం అని తెలిపారు. మా ప్రజలు ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పడితే ఇక్కడి ప్రజలకు ఉపాధి దొరుకుతుందని భూములు ఇచ్చారు.కానీ ఎకో టౌన్ లాంటి ప్రతిపాదన తెచ్చి మా ప్రాంతాలలో పర్యావరణ సమస్యలను కొని తెచ్చుకోవడానికి సిద్ధంగా లేమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ...సిద్దాపూర్ లో ఏకో టౌన్ ప్రతిపాదన వద్దని కోరుతున్నందున ముఖ్యమంత్రి కి నివేదిస్తానని తెలిపారు. ప్రజలకు అనుకూలంగా నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశీనాథ్ రెడ్డి పాల్గొన్నారు..



మొదటిపేజీ తరువాయి

## బిఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి

### కల్లాల వద్ద దైన్యంగా రైతులు
### వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి
### పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు

**హైదరాబాద్,మే27తెలంగాణ వీణ):**

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆపత్కాలంలో రైతన్నలకు భరోసా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పలు మార్కెట్ యార్డుల్లో వడ్లు వర్షానికి కొట్టుకుపోతుంటే రైతన్నలు కన్నీరుమున్నీరు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు లేక సెల్‌ఫోన్‌ల వెలుతురులో రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి పడుతున్న అవస్థలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లేకపోవడం వల్లే నేడు రైతన్నలు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్లే రైతుల ఆరుగాలం కష్టం కళ్లముందే నీళ్లపాలవుతోందని ధ్వజమెత్తారు. ఈ కష్టకాలంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ శ్రేణులన్నీ క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని కేటీఆర్ సూచించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తక్షణమే తమ తమ పరిధిలో అకాల వర్షాల వల్ల ప్రభావితమైన అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు. రైతుల పక్షాన నిలబడి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా, రైతులకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచాలని దిశానిర్దేశం చేశారు. మార్కెట్ యార్డుల్లో తడిసిన వరి, మొక్కజొన్న తదితర ధాన్యాన్ని తేమ శాతం, తరుగు లాంటి ఎలాంటి సాకులు చెప్పకుండా బేషరతుగా కనీస మద్దతు ధరకు (ఓ÷ూఖ) ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరికీ వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకో వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మొద్దునిద్ర వీడి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

మొదటిపేజీ తరువాయి

## మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తాం

లక్షలాదిమంది కార్యకర్తలు తొలిరోజే అదరగొట్టారని ప్రశంసించారు. పశ్చిమాసియా యుద్ధవాతావరణం మూలంగా మహానాడును వర్చువల్‌గా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. 'సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు' అని 44 ఏళ్ల క్రితం పుట్టిన పార్టీ తెలుగుదేశం అని వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనను టీడీపీ పరిచయం చేసిందని ప్రస్తావించారు. జెండర్ ఈ క్వాలిటీ, సామాజిక సమస్యలపై తెలుగుదేశం పోరాడిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జాతీయ జెండా దేశానికి గౌరవం.. పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసమని చంద్రబాబు అన్నారు. రెండ్రోజుల పాటు జరిగే మహానాడు ప్రారంభం సందర్భంగా ఆయనమాట్లాడారు. సంస్కరణలకు, విజన్ పాలిటిక్స్‌కు నాంది తెలుగుదేశమని తెలిపారు. దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ తెదేపా అని కొనియాడారు. జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరినీచిన ఏకైక ప్రాంతీయ పార్టీ మనదని గుర్తుచేశారు. మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తామని ధీమా వ్యక్తంచేశారు. కూడు, గూడు నీడ లాంటి సంక్షేమ విధానాలతో తెదేపా ఆవిర్భవించిందని గుర్తు చేశారు. 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం చేస్తూనే ఉందన్నారు. దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా ప్రజా పోరాటాలు ఆపలేదని గుర్తుచేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. మహిళల వంటింటి కష్టాలు తగ్గేందుకు నాడు గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇచ్చాం. నేడు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్థిక, సామాజిక గౌరవమిస్తున్నాం. ఎన్టీఆర్ హయాంలో మహిళలకు ఆస్తి హక్కు కల్పించాం. తల్లికి వందనం వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నాం. మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అని నిరూపించాం. గంజాయి, డ్రగ్స్‌పై అత్యంత కఠినంగా ఉన్నాం. సోషల్ సైకోల తాటతీసి. మహిళల గౌరవాన్ని కాపాడుతాం. నాడు ఒక్క ఐటీనే.. యువత తల రాత మార్చింది. తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు పెరిగాయి. ఏఐ, క్వాంటమ్, డేటా సెంటర్లు వంటివన్నీ రాష్ట్రానికి వస్తున్నాయి. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 20 లక్షల మందికి ఉద్యోగాలిస్తామని చెప్పాం. ఎంవోయూలన్నీ పూర్తయితే ఇది సాధ్యమే. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడాం. ఇప్పుడు గేర్ మార్చాం.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడుతున్నాం. ఏ ప్రాజెక్టు వచ్చినా మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తున్నాం. 288 ప్రాజెక్టులు ప్రారంభించే రోజు కూడా నిర్ణయించేశాం అని సీఎం తెలిపారు. వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందేమో కానీ... కార్యకర్తల్లో జోరు మాత్రం తగ్గలేదని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. అన్ని క్లస్టర్లను అనుసంధానించి మహానాడును నిర్వహిస్తున్నామని తెలిపారు. యుద్ధం వల్ల మహానాడును హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహిస్తున్నామని వివరించారు. మీటింగ్ మోడల్ మారిందే తప్ప.. మహానాడు విధానం మారలేదని అన్నారు. భవిష్యత్తు గురించి అన్ని విషయాలు చర్చించుకుందామని తెలిపారు. కూడు, గూడు, నీడ లాంటి సంక్షేమ విధానాలతో టీడీపీ ఆవిర్భవించిందని ప్రస్తావించారు. జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారి గౌరవం, ఆత్మవిశ్వాసమని ఉద్ఘాటించారు. ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం జెండా చూస్తేనే నమ్మకం, భరోసా కలుగుతోందని తెలిపారు. నాటికి, నేటికి టీడీపీపై ప్రజలకు ఆదరణ చెక్కు చెదరలేదని చెప్పారు. 45 ఏళ్లుగా ప్రజాసమస్యల కోసం టీడీపీ నిరంతర పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా టీడీపీ నేతలు, కార్యకర్తలు ప్రజా పోరాటాలు ఆపలేదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'వైసీపీ హయాంలో నరహంతకులు పీకలు కోస్తున్నా.. టీడీపీ కార్యకర్తలు తెలుగుదేశం జెండాను వీడలేదు. చంద్రయ్య లాంటి కార్యకర్తను నరుకుతున్నా.. జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినదించి అమరుడయ్యారు. ఆయన స్ఫూర్తి కలకాలం నిలుస్తోంది. అక్రమంగా నన్ను జైల్లో పెట్టారు, లోకేశ్ యువగళాన్ని అడ్డుకున్నారు. మన నేతలను అరెస్టు చేశారు. బాధితులనే నిందితులుగా చేశారు. అయినా టీడీపీ వెనకడుగు వేయలేదు. ప్రజాస్వామ్యం కోసం టీడీపీ నిలిచిందని అంటూ వివరించారు. ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్ర పునర్నిర్మాణం కోసం పనిచేస్తున్నాం. ప్రజలు ఆదరించి, ఆశీర్వదించి రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత అప్పగించారు. పాలనలో అగ్రెసివ్‌గా, ప్రోగ్రెసివ్‌గా ముందుకు వెళ్తున్నాం. మహిళా సాధికారిత, సామాజిక, ఆర్థిక రాజకీయ గౌరవం కోసం టీడీపీ పనిచేస్తోంది. ఆస్తి హక్కు నుంచి.. నేడు తల్లికి వందనం వరకూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించటంతో పాటు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ టీడీపీ వారి వెనుక ఉంటుంది. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మార్చాం. ఇది చూసే నా చిన్నప్పుడు ఇష్టంగా నడిపిన రాయల్ ఎన్‌ఫిల్డ్ కూడా రాష్ట్రానికి వచ్చింది. 1875 ప్రాంతాల్లో మహానాడు హైబ్రిడ్ సమావేశం జరుగుతోంది. ఏ తీర్మానానికి ఎంతమంది ఆమోదం తెలిపారో రియల్ టైంలో వస్తున్నాయి.

మొదటిపేజీ తరువాయి

## ప్రధాని మోడీతో తమిళనాడు సిఎం విజయ్ భేటీ

అనంతరం ఇరువురు నేతలు కలిసిన సందర్భంగా తీసిన ఫొటోలను పీఎంవో 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. ఇటీవల నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా 'అనైమంగళం' రాగి శాసనాలను తిరిగి భారత్‌కు రప్పించడంలో ప్రధాని మోదీ చేసిన కృషికి సీఎం విజయ్ కృతజ్ఞతలు తెలిపారని పేర్కొంటూ తమిళనాడు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. మేకెదాటు డ్యామ్ వివాదం అంశంపైనా ప్రధానితో చర్చించినట్లు పేర్కొంది. తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నౌకాదళం అరెస్టు చేయడం, వేధించడం వంటి ఘటనలు పెరుగుతుండటంపై సీఎం ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపింది. ఈ ఏడాదిలోనే 12 అరెస్టులు నమోదయ్యాయని, ప్రస్తుతం 58 మంది మత్స్యకారులు శ్రీలంక నిర్బంధంలో ఉన్నారని ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించింది. మత్స్యకారులను, వారి పడవలను తక్షణమే విడుదల చేయాలని శ్రీలంక ప్రభుత్వాన్ని కోరాల్సిందిగా అభ్యర్థించినట్లు పేర్కొంది. అనంతరం ఆయన నేరుగా తమిళనాడు హౌస్‌కు చేరుకోవడంతో గౌరవ వందనంతో ఆయనకు సాదర స్వాగతం లభించింది. తమిళనాడు సీఎంగా విజయ్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఢిల్లీకి రావడం ఇదే ప్రథమం. విజయ్ తన పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కూడా కలుసుకోనున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను 10 జన్‌పథ్‌లో కలుసుకోనున్నారు. విజయ్ సమావేశం నేపథ్యంలో జన్‌పథ్ వెలుపల రాహుల్–విజయ్ పోస్టర్లు వెలిసాయి. కాగా, వామపక్షాలు, ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీల నేతలు కూడా తమిళనాడు హౌస్‌లో విజయ్‌ను కలుసుకోనున్నారు.

మొదటిపేజీ తరువాయి

## కెటిఆర్ సవాల్‌పైనా మరోమారు ఘాటు విమర్శలు

### ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం
### ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి
### జీహెచ్‌ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు
### మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,మే27తెలంగాణ వీణ):**

రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి అవసరమైన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లాం. 13 చోట్ల స్థలాలు పరిశీలించాం. జీహెచ్‌ఎంసీలో స్థలం కొరతతో 18వేల ఇళ్లే ఇచ్చాం. పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నాం. జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో, నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాం అని వివరించారు. పేదల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగానే యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మిస్తాం. ఒక్క రూపాయి ఫీజు కూడా తీసుకోకుండా మహిళల పేరుమీద రిజిస్ట్రేషన్ న్ చేస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పంపిణీ జరుగుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 10 ఇళ్లు కూడా నిర్మించలేదు. మా ప్రభుత్వం వచ్చాక ఒక్కో నియోజకవర్గానికి 3,500కు పైగా ఇళ్లు ఇచ్చాం. రెండో విడతలో 2వేల ఇళ్లు కేటాయిస్తాం అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు, తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సవాల్ విసిరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే ఎక్కువ కడితేనే తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. లేదంటే ఎమ్మెల్యేగా కూడా పోటీ చేయనని పేర్కొన్నారు. మీకంటే ఎక్కువ ఇళ్లు నిర్మిస్తే.. మీరు పోటీకి దూరంగా ఉంటారా? అంటూ కేటీఆర్‌ను పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. వీరిద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ మహానగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు నిరూపించినా.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ సవాల్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. మే 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో హైదరాబాద్‌లోని మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర ఏళ్లలోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. ఇందిరమ్మ పాలన అంటే ఏమిటో గ్రామాల్లోకి వెళ్లి ఆ ఇళ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుందని కేటీఆర్‌కు ఆయన స్పష్టం చేశారు. ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందంటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి చురకలంటించారు. అలాగే జూన్ 1వ తేదీన మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి నిన్న మొన్నటి వరకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందని కేటీఆర్‌కు పొంగులేటి గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్‌కు పొంగులేటి స్పష్టం చేశారు. దాంతో మీరు ప్రత్యేకంగా రాజకీయ సన్యానం తీసుకోనక్కర్లేదరటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి వ్యంగ్యంగా అన్నారు.

మొదటిపేజీ తరువాయి

## ఆస్పత్రిలో చేరిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు.. అనారోగ్య సమస్య ఏంటి..?

ప్రస్తుతం నెతన్యాహు ఇంకా వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్నట్లు తెలుస్తోంది. నెతన్యాహు వయసు 76 ఏళ్లు. అందువల్ల ఆయనకు వయసు సంబంధిత సమస్యలు ఏమైనా వచ్చాయా అని అభిమానులు ఆరా తీస్తున్నారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంపై ఇజ్రాయెల్‌లో ప్రచారం జరుగుతోంది. ఆయన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారని అక్కడి మీడియా ప్రచారం. గత నెలలో ఈ అంశంపై ఆయన ఒక ప్రకటన చేశారు.ఇదే ఆస్పత్రిలో ప్రొస్టేట్ కణితికి సంబంధించి రేడియేషన్ చికిత్స తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ చికిత్స విజయవంతమైందన్నారు. కావాలనే తన దేశ ప్రజలకు తెలియకుండా ఈ విషయాన్ని దాచిపెట్టానన్నారు. ఈ సమాచారాన్ని అడ్డం పెట్టుకుని ఇరాన్ తప్పుడు ప్రచారానికి పూనుకుంటుందనే ఉద్దేశంతోనే తన అనారోగ్యాన్ని వెల్లడించలేదన్నారు. ఇరాన్ యుద్ధం సమయంలో దీన్ని వెల్లడించడం సరికాదని భావించినట్లు చెప్పారు. అయితే, తనకు కచ్చితంగా ఏమైంది అనే విషయాన్ని, చికిత్స పూర్తైందా లేదా అనే విషయాల్ని మాత్రం నెతన్యాహు వెల్లడించలేదు.ఆయనకు క్యాన్సర్ సోకిందని, దీనికి చికిత్స తీసుకుంటున్నారని అప్పట్లో ఒక ప్రకటన వెలువడింది. 2023లో ఆయన చికిత్స కోసం షెబా మెడికల్ సెంటర్‌కు వెళ్లినప్పటి నుంచి నెతన్యాహు అనారోగ్యంపై ఇలా రకరకాల ప్రచారాలు జరుగుతూనే ఉన్నాయి. మరోవైపు.. మిడిల్ ఈస్ట్ సంక్షోభానికి సంబంధించి లెబనాన్‌పై ఇజ్రాయెల్ తాజాగా దాడులకు దిగింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి.

# ఆరో రోజుకు చేరుకున్న VOA గ్రామదీపిక కార్మికుల రిలే నిరాహార నిర్వాదిక సమ్మె

బిబిమద్దతు తెలిపిన ఏఐటీయూసీ జిల్లా నాయకులు మంకెన కృష్ణ

తెలంగాణ వీణ //ఖమ్మం బ్యూరో

ఖమ్మం:---గ్రామ దీపిక కార్మికులు న్యాయమైన డిమాండ్స్ ను VOA ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న సందర్భంగా మంకెన కృష్ణ దీక్షా శిబిరం వద్దకు విచ్చేసి మద్దతు తెలిపి వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి గాని ప్రభుత్వ అధికారులు గాని పాలకవర్గంలో ఉన్న పెద్దలు గాని ఎక్కడ కూడా ఖమ్మం జిల్లా లో మరియు తెలంగాణ రాష్ట్రంలో వారి యొక్క దీక్ష శిబిరానికి వెళ్లి మీ బాధ ఏంటి మీరు ఏ సంస్థపై దీక్షలో కూర్చున్నారు మీకు ఏ కష్టం వచ్చింది మీకు మేము అండగా ఉంటాము అని వారిని ఇచ్చిన ఎవరు రాకపోవడం చాలా బాధాకర విషయం అని వారు వాపోయారు అయినా కూడా మీ అందరికీ ఏఐటీయూసీ అండగా ఉంటుందని ఏఐటీయూసీ ఒక బలమైన కార్మిక సంఘశీ మీ సమస్య తీరేంతవరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం మా వంతుగా చేస్తాం మీ ఆరు డిమాండ్స్ నెరవేర్చుకునేంతవరకు వరకు ఏఐటియుసి ఖమ్మం జిల్లా సమితి తరఫున ప్రత్యేక మద్దతు తెలియజేయడం జరిగింది జిల్లా వ్యాప్తంగా మీ అందరికీ అండగా ఉంటుందని చెప్పడం జరిగింది ప్రతిరోజు ఏఐటీయూసీ నాయకత్వం మీ దీక్ష శిబిరాన్ని సందర్శించి మీ కష్టాలకి ఏఐటీయూసీ అండగా ఉండాలని జిల్లా నాయకులు మాకు ఆదేశించడం జరిగింది భాగంగానే మీకు మా మండలం నుండి మీ దీక్ష పూర్తయ్యేంతవరకు మా మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు



# పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు

## ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడి

హైదరాబాద్,మే27తెలంగాణ వీణ):

తెలంగాణలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మోస్తరు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఆ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు హైదరాబాద్ సహా పలు జిల్లాలకు అలర్ట్ జారీ చేశారు. జనగామ, మహబూబ్‌నగర్, మేడ్చల్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రానున్న మూడు గంటల్లో వర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలాగే రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు ఈదురుగాలుల హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల్లో రెండు, మూడు రోజులుగా ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని నెలలుగా ఎండలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇది ఉపశమనం కలిగించినట్లు అయ్యింది. మరోవైపు అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వర్షాల దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు.

# పెరుగుతున్న ఎండల తీవ్రత

## అప్రమత్తంగా ఉండాలని ప్రధాని సూచన

న్యూఢిల్లీ,మే27తెలంగాణ వీణ):

దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎండ తీవ్రత పెరుగుతోందని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు రోజువారీ జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని పోస్టు పెట్టారు. ముఖ్యంగా శరీరం డీహైడ్రేట్‌కు గురికాకుండా చూసుకోవాలని, బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా తాగునీటిని వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఎండ తీవ్రత ఉన్న సమయాల్లో అవసరం లేకుండా బయట తిరగకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దాహంతో ఉన్న వారికి ఒక గ్లాస్ నీరు అందించాలని, ఇళ్ల ముందు, దుకాణాల బయట మట్టికుండల్లో తాగునీరు ఏర్పాటు చేయాలని కోరారు. ఇతరులకు తాగునీరు అందించే వారిని అభినందిస్తున్నానని ప్రధాని పేర్కొన్నారు.

# మల్కాజిగిరిలో UPHC నిర్మాణానికి స్థల పరిశీలన





ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి అధికారులతో జాయింట్ ఇన్‌స్పెక్షన్

తెలంగాణ వీణ , మల్కాజిగిరి,

మల్కాజిగిరి నియోజకవర్గంలోని వాయు పురి కాలనీలో నిర్మించ తలపెట్టిన ఖూఎజ (అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్) భవన నిర్మాణానికి సంబంధించి నేడు స్థల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు. జాయింట్ ఇన్‌స్పెక్షన్‌లో DMHO ఉమా గౌరీ, MRO సీతారాం, EE లక్ష్మణ్ తదితర అధికారులు పాల్గొన్నారు. గత కొంతకా లంగా ఖూఎజ భవనం నిర్మాణం కోసం ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి జిల్లా కలెక్టర్ మనూ చౌదరి తదితర అధికారులను కలిసి కృషి చేశారు. ఎమ్మెల్యే కృషి ఫలితంగా కలెక్టర్ రూ. 1.4 3 కోట్ల నిధులను మంజూరు చేసి నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణా నికి సంబంధించిన స్థలాన్ని మంజూరు చేయడంతో నేడు ఆ స్థలాన్ని పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి ఖూఎజను సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# నేరేడ్‌మెట్‌లో సెంటరింగ్ పనులు బంద్






-- నిరాహార దీక్షకు దిగిన కాంట్రాక్టర్లు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి

తెలంగాణ వీణ , హైదరాబాద్,

నేరేడ్‌మెట్‌లో గ్రేటర్ హైదరాబాద్ సెంట రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్య ంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంటరింగ్ కార్మికులు నిర్మాణ రంగానికి వెన్నెముకలాంటివారని పేర్కొన్నారు. వారు కష్టపడి పనిచేయ కపోతే ఏ భవనం, ఏ ప్రాజెక్ట్ కూడా పూర్తికాదని అన్నారు. సెంటరింగ్ కార్మికు లకు తగిన రక్షణ, గుర్తింపు, సంక్షేమం అందకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిర్మాణ సామగ్రి ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, మరో వైపు కార్మికులకు సరైన వేతనాలు అందక పోవడం, ప్రమాద భద్రతా సదుపాయాల లేమి, కాంట్రాక్టర్లపై ఆర్థిక భారం పెరగడం వంటి సమస్యలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. సెంటరింగ్ పనులకు తగిన రేట్లు నిర్ణయించి వాటిని కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు బీమా, వైద్య సదుపాయాలు, ప్రమాద భద్రత కల్పించడం అత్యవసరమని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలు తీసుకురావాలని కోరారు. సంఘం ఐక్యంగా ఉంటేనే హక్కు లను సాధించగలమని, సభ్యులం దరూ సంఘం నిర్ణయించిన నిబంధనలు పాటిస్తూ పరస్పర సహకారంతో ముం దుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. సభ్యత్వ నమోదు నుంచి కార్మిక సంక్షేమ కార్యక్రమాల వరకు ప్రతి అంశాన్ని క్రమబద్ధంగా అమలు చేయడం అవసరమ న్నారు. కార్మికుల ప్రయోజనాల కోసం అవసరమైతే పోరాటానికి కూడా వెనుకా డకూడదని, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ఎప్పుడూ తమ వంతు సహకారం అందిస్తా నని ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి తెలిపా రు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బద్దం పరశురామ్ రెడ్డి, జేపీసీ వెంకన్న, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాలిక్, ఎలక్ట్రో - మెకానికల్ వెహికల్ లిఫ్టర్‌ను ప్రారంభించిన







బిబిబిపోలీస్ కమిషనర్ సునీల్ దత్

తెలంగాణ వీణ ఖమ్మం బ్యూరో

ఖమ్మం:--పోలీసు వాహనాల నిర్వహణను మెరుగుపరచడానికి, మరమ్మతులను వేగవంతం చేయడానికి యంటి సెక్షన్ వర్క్ షాప్‌లో ఏర్పాటు చేసిన హైడ్రాలిక్, ఎలక్ట్రో - మెకానికల్ వెహికల్ లిఫ్టర్‌ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం రోడ్లపై తిరగడం వల్ల వచ్చే వాహన మరమ్మతుల కోసం మెకానిక్ వర్క్ షాప్ లలో గంటల తరబడి కాకుండా నిమిషాల్లో సిద్ధమయ్యే విధంగా వెహికల్ లిఫ్టర్లు కీలక పాత్ర పోషిస్తాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. దీనివల్ల పోలీస్ శాఖ వాహనాల జీవితకాలం పెరగడమే కాకుండా, నిర్వహణ ఖర్చులు తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, ఏఆర్ ఏసీపీ లు సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, నాగుల్ మీరా పాల్గొన్నారు.

# శ్రీనగర్ కాలనీ పార్కులో 'ఓపెన్ జిమ్' ఏర్పాటు చేయాలి....

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్‌కు కాలనీవాసుల వినతి.....

తెలంగాణవీణ, నాచారం :


నాచారం డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీ పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, అధ్వాన్నంగా మారిన అంత ర్గత రహదారిని పునర్నిర్మించాలని కోరు తూ కాలనీ నివాసితులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. బుధవారం కాలనీవా సులు ఆయనను మర్యాదపూ ర్వకంగా కలిసి స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ.. శ్రీనగర్ కాలనీలో ఉన్న పార్కుకు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో వృద్ధులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో వస్తుంటారని, అక్కడ 'ఓపెన్ జిమ్' ఏర్పాటు చేస్తే ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. దీనితో పాటు కాలనీలోని ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారిందని, రాకపోక లకు తీవ్ర ఇబ్బందులు ఎదురవు తున్నందున తక్షణమే కొత్త సిమెంట్ రోడ్డు నిర్మించేలా చొరవ చూపాలని కోరారు. కా లనీవాసుల వినతిపై సాయిజెన్ శేఖర్ సానుకూలంగా స్పందించారు. స్థానిక ప్రజ ల సౌకర్యార్థం కాలనీ పార్కులో త్వరలోనే ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయిస్తానని, అలాగే దెబ్బతిన్న రహదారి స్థానంలో కొత్త సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు కూడా త్వరగా ప్రారంభమయ్యేలా సంబంధిత



అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు వెంకటేష్, శ్రీనివాస్, బాలకృష్ణ, భూషణ్, వినోద్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణవీణ
మీ గళానికి మా కలం
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9395599999

# అర్హులైన నిరుపేదలందరికీ దశలవారీగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు...







## లబ్ధిదారుల ఆత్మగౌరవానికి ప్రతీక - మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## రూ.15.5 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

## కైతలాపూర్‌లో ఇళ్ల కేటాయింపు

**తెలంగాణవీణ, మేడ్చల్ జిల్లా ప్రతినిధి :**

రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలందరికీ దశలవారీగా రెండు పడకల గదుల ఇళ్లను అందించడమే ప్రభుత్వ దృఢసంకల్పమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కైతలాపూర్‌లో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ కె. నవీన్ రావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జిల్లా కలెక్టర్ మను చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. నిజమైన పేదలకు ఇళ్లను కేటాయించే ఈ శుభకార్యంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఫతేనగర్ పరిధిలోని అమృత్‌నగర్ తండాకు చెందిన 62 మంది గిరిజన నిరుపేద నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇళ్లను కేటా యించడం జరిగిందని గుర్తుచేశారు. ప్రతి నియోజకవర్గానికి ప్రాథమికంగా 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని మంత్రి తెలిపారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని పేదవారికి, ఎలాంటి వివక్ష లేకుండా దశలవారీగా రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించి ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వ్యవస్థలను ఆధునీకరి స్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే కూకట్‌పల్లిలో ఫ్లైఓవర్లు, రోడ్డు విస్తరణ కోసం రూ. 15.5 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను అందిస్తోందన్నారు. మహిళా సాధికారత కోసం ఇందిరమ్మ ఇళ్లతో పాటు మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత పెన్షన్లు, కల్యాణ లక్ష్మి/షాదీ ముబారక్, వడ్డీలేని రుణాలు, కొత్త రేషన్ కార్డుల వంటి పథకాలు ఎంతో దోహదపడుతున్నాయని వివరించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధికి రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఢిల్లీ తరహాలో హైదరాబాద్ కాలుష్య బారిన పడకుండా ఉండేందుకు మూసీ నది ప్రక్షాళన, చెరువుల పునరుద్ధరణ వంటి విప్లవాత్మక చర్యలు చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఆత్మగౌరవ ప్రతీకలు: కలెక్టర్ మను చౌదరి జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ.. నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న రెండు పడకల గదుల ఇళ్లు వారి ఆత్మగౌరవానికి ప్రతీకలని కొనియాడారు. కైతలాపూర్‌లో మొత్తం 144 ఇళ్లు మంజూరు కాగా, ప్రస్తుతం మొదటి విడతలో 62 మందికి కేటాయించామని, మిగిలిన ఇళ్లను కూడా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా త్వరలోనే దశలవారీగా అర్హులకు అందజేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం అధ్యక్షులు బండి రమేష్, అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మల్కాజిగిరి ఆర్డీఓ శ్యాంప్రకాష్, కూకట్‌పల్లి ఎంఆర్ఓ స్వామి, హౌసింగ్ పీడీ రమణమూర్తి ,ఇతర ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అల్వాల్ సత్యసాయి కాలనీలో “మీ సురక్ష” అవగాహన కార్యక్రమం

## ప్రజల భద్రత, సైబర్ నేరాల నివారణపై పోలీసుల సూచనలు

**తెలంగాణ వీణ , అల్వాల్,**

అల్వాల్ పరిధిలోని సత్యసాయి కాలనీ, హస్మత్‌పేట్‌లో “మీ సురక్ష” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అల్వాల్ ఎస్‌హెచ్‌ఓతో పాటు సెక్టర్ ఎస్‌ఐ చంద్రశేఖర్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కాలనీ వాసులకు పొరుగువారి వివరాలు, వృద్ధులు, గృహ సహాయకులు, వాచ్‌మెన్‌లు, డ్రైవర్లు, అద్దెదారులు మరియు ఇతర సహాయక సిబ్బంది వివరాలను “మీ సురక్ష” యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ సమాచారం ద్వారా నేరాల నివారణకు తోడ్పాటు లభించడంతో పాటు, ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు పోలీసులు వేగంగా దర్యాప్తు చేపట్టేందుకు ఉపయోగపడుతుందని వివరించారు. ప్రజల భద్రత, సమర్థవంతమైన పోలీసింగ్ కోసం ఈ సమాచారం కీలకమని తెలిపారు. అలాగే ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, ఓటీపీ మోసాలు, నకిలీ కస్టమర్ కేర్ కాల్స్, సోషల్ మీడియా హ్యాకింగ్, యూపీఐ మోసాలు, అనుమానాస్పద లింకులు మరియు ఏపీకే ఫైళ్లపై అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తులతో ఓటీపీలు, బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్‌ లేదా వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ లేదా నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఇళ్ల దొంగతనాలు, చోరీలు మరియు అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై కూడా అవగాహన కల్పించారు. కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని సక్రమంగా నిర్వహించాలని, గృహ సహాయకులు మరియు అద్దెదారుల వివరాలను తప్పనిసరిగా ధృవీకరించాలని సూచించారు. ప్రయాణాల సమయంలో ఇళ్లను భద్రంగా ఉంచుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ట్రాఫిక్ భద్రతపై కూడా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్‌లు మరియు సీట్‌బెల్ట్‌లు తప్పనిసరిగా వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్లు ఉపయోగించవద్దని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచిస్తూ, కుటుంబ సభ్యుల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించాలని తెలిపారు. సత్యసాయి కాలనీ నివాసితులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ప్రజల భద్రత కోసం పోలీసులు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను అభినందించారు.



# కూకట్‌పల్లి డిపోలో 60 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభం....







## ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికలు.. విలీన ప్రక్రియ ప్రారంభం

## రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో 1050 ఎలక్ట్రిక్ బస్సులు.....

**తెలంగాణవీణ, హైదరాబాద్ ;**

హైదరాబాద్ నగరంలో కాలుష్య రహిత ప్రజా రవాణాను పెంపొందించే దిశగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మరో కీలక అడుగు వేసింది. గ్రీన్ ఛాలెంజ్‌లో భాగంగా కూకట్‌పల్లి డిపోకు చెందిన 60 నూతన ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో హైదరాబాద్ నగరం వాయు కాలుష్యం కోరల్లో చిక్కుకుని మరో ‘ఢిల్లీ’లా మారకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం పర్యావరణహిత ఎలక్ట్రిక్ బస్సులను పెద్ద ఎత్తున అందుబాటులోకి తెస్తోందని ప్రకటించారు. ప్రస్తుతం ఒక్క హైదరాబాద్‌లోనే 540 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తుండగా, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1050 ఈవీ బస్సులు ప్రయాణికులకు సేవలు అందిస్తున్నాయని వెల్లడించారు. కార్మికులకు పీఆర్‌సీ.. త్వరలో గుర్తింపు ఎన్నికలు ఆర్టీసీ కార్మిక సంక్షేమం గురించి మంత్రి మాట్లాడుతూ.. త్వరలోనే సంస్థలో కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఆ తర్వాత ఎన్నికైన సంఘాలతో కలిసి ఆర్టీసీ విలీన ప్రక్రియను అధికారికంగా ప్రారంభిస్తామన్నారు. కార్మికులకు పీఆర్‌సీ (ౖగా=జ) అమలుతో పాటు వారి సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. కార్మికుల సమస్యలను క్షేత్రస్థాయిలో నేరుగా తెలుసుకునేందుకు ప్రతి రెండో మంగళవారం ప్రత్యేకంగా సమయం కేటాయించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రధాన డిపోల్లో అత్యాధునిక ఛార్జింగ్ స్టేషన్లు : ఈడీ వై. నాగిరెడ్డి టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి మాట్లాడుతూ.. ఈవీ బస్సుల విస్తరణలో భాగంగా ప్రధాన డిపోలు, బస్టాండ్‌లలో అత్యాధునిక ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శబ్ద, వాయు కాలుష్యం లేని ప్రయాణాన్ని అందించడంతో పాటు ప్రయాణికులకు అత్యంత సౌకర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణ అనుభవాన్ని ఈ ఈవీ బస్సులు కల్పిస్తాయన్నారు. సంస్థను లాభాల బాటలో నడిపిస్తూనే, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. బస్సుల ప్రారంభోత్సవం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండీ నాగిరెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కలెక్టర్ మను చౌదరి తదితరులు నూతన ఎలక్ట్రిక్ బస్సులో ప్రయాణించి, అందులోని సౌకర్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఆర్టీసీ ఈడీలు సిహెచ్. వెంకన్న, రాజశేఖర్ లతో పాటు పలువురు ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గరీబోళ్ల కుటుంబాలలో పెద్ద కొడుకుగా బాధ్యత తీసుకున్నపొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా..

## బిబిబిబిబాధిత కుటుంబాలకు అండగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**తెలంగాణ వీణ //ఖమ్మం బ్యూరో**

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని ధర్మతండా,కేశవాపురం,జీళ్ళచెరువు, గోపాలరావు పేట,చేగొమ్మ, ముత్యాల గూడెం, పోచారం, కిష్టాపురం, తుర్కగూడెం నరసింహుల గూడెం, కొత్తూరు, ఎర్రగడ్డ, గైగోలపల్లి, చౌటపల్లి, బోడియ తండా, లాల్ సింగ్ తండా, సంధ్య తండా గ్రామాల్లో వివిధ కారణాలతో మరణించిన 118 కుటుంబాలకు ఇచ్చిన మాట ప్రకారం గరీబోళ్ల కుటుంబాలలో పెద్ద కుమారుడిగా బాధ్యతలు తీసుకుంటానని చెప్పి మరి తన ౖరా= చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (శీనన్న) ఆత్మీయ భరోసా కింద ?10,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ,ఇటీవల కాలంలో గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన తాళ్లూరి సరసమ్మ గారు మరణించిన సందర్భంగా తన కుమారుడు, తాళ్లూరి వెంకటేశ్వర్ల కుటుంబ సభ్యులకు 10000 అందజేశారు...ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, కష్టకాలంలో అందించిన ఈ సహాయం తమకు ఎంతో ఊరటనిచ్చిందని, మానవతా విలువలకు ప్రతీకగా నిలుస్తున్న శీనన్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి,కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, జిల్లా చెరువు ఉపసర్పంచ్ నల్లమల శేఖర్ ,ఇంటూరి పుల్లయ్య,గాదె ఉపేందర్, జొన్నలగడ్డ రవి,గాదే వెంకటేశ్వర్లు, నల్లమల నవీన్, బత్తుల సత్యనారాయణ బెల్లం సునీల్, అయితగాని రాంగోపాల్ ,మొక్క ఉపేందర్,ఆయా గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది....



తెలంగాణవీణ
8328209811

# మహిళల ఆర్థిక స్వావలంబనకు సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు ఆదర్శం







బిబిడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బిబిగ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క)

తెలంగాణ వీణ// ఖమ్మం బ్యూరో ఖమ్మం:--

దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్ ఏర్పాటు మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు బోనకల్ మండలంలోని అన్ని గ్రామాలకు పైలట్ ప్రాజెక్టు క్రింద సోలార్ విద్యుత్ సరఫరాలిపంట అవశేషాలను కాల్చితే చట్టప్రకారం చర్యలు ఎర్రుపాలెం మండలంలో సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభించి, పెట్రోల్ బంకు కు భూమి పూజ చేసిన డిప్యూటీ సీఎంలి మహిళల ఆర్థిక స్వావలంబన కోసం మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), పంచాయ తీరాజ్ శాఖ స్పెషల్ సీఎస్ దాన కిషోర్, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, సెర్ఫ్ సీఈఓ దివ్యా దేవరాజన్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పర్యటించిన డిప్యూటీ సీఎం వెంకటాపురంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో 2 కోట్ల 84 లక్షలతో ఏర్పాటు చేసిన 1 మెగా వాట్ సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ప్రారంభించి, కోటి 30 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న హెచ్‌పీసీఎల్ పెట్రోల్ బంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం గర్వకార ణమన్నారు.గతంలో వైఎస్సార్ హయాంలో ప్రవేశపెట్టిన పావలా వడ్డీ, వడ్డీ లేని రుణాల పథకాలను తిరిగి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మహిళా సంఘాలకు రూ.5 లక్షల వరకు ఉన్న వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని తెలిపారు. పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఇందిరమ్మ క్యాంటీన్లు, ఆర్టీసీకి అద్దె బస్సులు, టర్మరిక్ యూనిట్లు వంటి పెద్ద వ్యాపారాల్లో మహిళా సంఘా లను భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొన్నారు.ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తామని ప్రకటించగా, తొలి రెండున్నరేళ్లలోనే రూ.66 వేల కోట్ల రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. మహిళా సంఘాలకు తక్కువ ధరకు భూములు కేటాయించి, సాంకేతిక సహకారం అందిస్తూ సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేపడుతున్నామని, ఉత్పత్తి అయ్యే విద్యుత్తును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వెల్లడిం చారు.రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగినా ఎలాంటి కోతలు లేకుండా నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. గతంలో 15 వేల మెగావాట్లుగా ఉన్న పీక్ డిమాండ్ ప్రస్తుతం 18,480 మెగావాట్లకు చేరిందన్నారు. బోనకల్ మండలంలోని అన్ని గ్రామాలకు పైలట్ ప్రాజెక్టు క్రింద సోలార్ విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడిం చారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా రైతులు పంట అవశేషాలను కాల్చవద్దని సూచించారు. పంట అవశేషాల దహనం వల్ల అగ్ని ప్రమాదాలు, కాలుష్యం పెరుగుతాయని, భవిష్యత్తులో ఎవరైనా కాల్చితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరిం చారు.గ్రామీ ణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడు తూ చైతన్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కావడం స్ఫూర్తి దాయకమన్నారు. మహిళల అభివృద్ధే తెలంగాణ ప్రగతికి పునాది అని పేర్కొన్నారు. మహిళలకు నాణ్యమైన ఇందిరమ్మ చీరల పంపిణీకి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోంద న్నారు.పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ సీఎస్ దాన కిషోర్ మాట్లాడుతూ ప్రపంచం మొత్తం గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు వేస్తోందని, సోలార్ విద్యుత్ పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. మహిళా సంఘాలను ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లులు, లాజిస్టిక్ పార్కుల నిర్వహణలో భాగస్వామ్యం చేసే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొం దిస్తోందన్నారు.సెర్ఫ్ సీఈఓ దివ్యా దేవరాజన్ మాట్లాడుతూ మహిళా సంఘాలు భారీ సోలార్ ప్రాజెక్టులను నిర్వహిౕంచడం సంతోషకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రెడ్కో సిఎండి అనిల మాట్లాడుతూ వెంకటాపురం గ్రామంలో రెండు మహిళా సంఘాలు కలిసి ఏర్పాటు చేసిన ఈ 1మెగా వాట్ సోలార్ ప్లాంట్ ద్వారా నెలకు సుమారు రూ.4.5 లక్షల ఆదాయం మహిళా సంఘాలకు లభిస్తుందని పేర్కొన్నారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా రూ.3 కోట్ల విలువైన ఈ భారీ ప్రాజెక్టు విజయవంతంగా ఏర్పాటు చేశామని తెలిపారు. సోలార్ ప్లాంట్ నిర్వహణపై మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని, ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే ఆదాయాన్ని మరిన్ని ఉపాధి అవకాశాల సృష్టికి వినియోగించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం టర్మ రిక్ బాయిలర్ యూనిట్‌లను, ఎర్రుపాలెం మండలంలోని అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులకు ఇండక్షన్ స్టవ్‌లు పంపిణీ చేసి, చైతన్య మండల సమాఖ్య సభ్యులకు 10 కోట్ల 45 చెక్కును డిప్యూటీ సీఎం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగం ఆందోళన చెందొద్దు..

## - తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

## - మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ వీణన్యూస్ ముస్తాబాద్/ సిరిసిల్ల

రైతులు ఆందోళన చెందవద్దని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ధాన్యం కొనుగోళ్లు, తరలింపు ఇతర అంశాలపై హైదరాబాద్ నుంచి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం రాత్రి సమీక్ష సమావేశం నిర్వహించగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి హాజరయ్యారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తడిసిన ధాన్యాన్ని తప్ప కుండా కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన తడిసిన ధాన్యాన్ని సత్వరమే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తున్నామన్నారు.అకాల వర్షాలకు తడిసిన 9,214 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు వెల్లడించారు. మాది రైతు పక్షపాత ప్రభుత్వం అని, చివరి గింజ వరకు కొనుగోలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రికార్డ్ స్థాయిలో అదీ రబీ సీజన్ లో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఉపక్రమించిందని తెలిపారు. ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు 66.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం చేరగా .. అందులో 57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇప్పటివరకు 10,097 కోట్ల రూపాయలను చెల్లించినట్లు వెల్లడించారు. దీనివల్ల 8.15 లక్షల మంది రైతులకు లబ్ది చెకురుందని ఆయన పేర్కొన్నారు. కొనుగోలులో తెలంగాణా రాష్ట్రం సరికొత్త రికార్డ్



సృష్టించిందన్నారు. ఇసుక సరఫరా చేసే లారీలను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు మళ్లించి సత్వరమే ధాన్యాన్ని మిల్లులకు రవాణ చేసేందుకు వినియోగించాలని సూచించారుధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ రైతాంగానికి ఎక్కడ ఆటంకాలు ఏర్పడ కుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కొచ్చిన్ మినరల్స్ లిమిటెడ్ కేసు

## మాజీ సిఎం పినరయ్ నివాసాలపై ఇడి దాడులు

తిరువనంతపురం,మే27తెలంగాణ వీణ):

కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నివాసంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులకు దిగింది. కొచ్చిన్ మినరల్స్ అండ్ రుటైల్ లిమిటెడ్ కేసులో భాగంగా సోదాలు చేపట్టింది. మాజీ సీఎం నివాసంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. రూ.1.72 కోట్ల ఈ మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. కొచ్చిన్ మినరల్స్ అండ్ రుటైల్ లిమిటెడ్ అనే ప్రైవేట్ కంపెనీ 2018-2019 మధ్యకాలంలో మాజీ సీఎం విజయన్ కుమార్తె టి.వీణకు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ కంపెనీకి ఎలాంటి సేవలు అందించలేదు. అయినప్పటికీ సీఎమ్ఆర్ఎల్ కంపెనీకి రూ.1.72 కోట్లు అక్రమంగా చెల్లించారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే, 2024లో ఈ ఆరోపణలపై విచారణ జరిపేందుకు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ కేసు దాఖలు చేసింది. ఈ కేసులో ఈడీ విచారణను రద్దు చేయాలని కోరుతూ సీఎంఆర్ఎల్ సంస్థ కేరళం హైకోర్టును ఆశ్రయించింది. మంగళవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం.. సీఎంఆర్ఎల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. కోర్టు తీర్పునిచ్చిన మరుసటి రోజే ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. తిరువనంతపురంలోని విజయన్ అద్దె ఇంటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 10 ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. బుధవారం తెల్లవారుజామున ఈడీ అధికారులు తిరువనంతపురం లోని పినరయి విజయన్ అద్దె నివాసం, కన్నూర్‌లోని ఆయన కుటుంబ నివాసం, కోజికోడ్‌లోని మాజీ పర్యాటక శాఖ మంత్రి పి.ఎ. మహమ్మద్ రియాస్ నివాసంతో సహా పలుచోట్ల ఏకకాలంలో సోదాలు ప్రారంభించారు. ఉదయం 6 గంటల ప్రాంతంలో పెద్ద సంఖ్యలో అధికారులతో, కట్టుదిట్టమైన గోప్యత మధ్య ఈ సోదాలు మొదలయ్యాయి.

# పాక్ మధ్యవర్తిత్వమే అసలు సమస్య

## సెనెటర్ లిండ్సే గ్రాహం అనుమానం

వాషింగ్టన్,మే27తెలంగాణ వీణ):

అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న చర్చల్లో మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్ పాత్రపై అగ్రరాజ్య సెనెటర్ లిండ్సే గ్రాహం అనుమానం వ్యక్తం చేశారు. పాక్ మధ్యవర్తిత్వమే అసలు సమస్య అని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా ఇజ్రాయెల్‌తో శత్రుత్వం నేపథ్యంలో పాకిస్థాన్ నిష్పాక్షిక మధ్యవర్తిగా వ్యవహరించలేదని గ్రాహం అభిప్రాయపడ్డారు. ఇరాన్‌తో శాంతి చర్చల్లో పాల్గొంటున్న దేశాలు అబ్రహం ఒప్పందాలపై సంతకాలు చేయాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇచ్చిన పిలుపుపై పాకిస్థాన్ ఆసక్తి కనబరచలేదు. అబ్రహం ఒప్పందాల్లో చేరేది లేదని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో పాక్‌పై గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇజ్రాయెల్‌ను వ్యతిరేకించే దేశం మధ్యవర్తిగా వ్యవహరించడం మరింత సమస్యాత్మకం' అని ఆయన వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్‌పై పాకిస్థాన్ సుదీర్ఘ కాలంగా ద్వేషంతో రగిలిపోతోంది. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా గతంలో పాక్ ఉన్నత స్థాయి అధికారులు చేసిన వ్యాఖ్యలు ఆందోళనకరంగా ఉన్నాయి. అబ్రహం ఒప్పందాలపై సంతకాలు చేయాలని ట్రంప్ ఇచ్చిన పిలుపునకు పాక్ వెంటనే సమాధానం ఇవ్వాలి. పాక్ ఎయిర్‌బేస్‌లో ఇరాన్ సైనిక విమానాలు పార్క్ చేసి ఉన్నట్టు ఇటీవల వచ్చిన వార్తలు అవాస్తవాలని కొట్టిపారెయ్యలేం' అని గ్రాహం పేర్కొన్నారు.

# ఉంగాండా మహిళలో ఎబోలా లక్షనాలు

## బెంగళూరుకు చేరుకున్న వెంటనే పరీక్షలు

## ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స

బెంగళూరు,మే27తెలంగాణ వీణ):

ఆఫ్రికా దేశాల్లో వేగంగా వ్యాపిస్తోన్న ఎబోలాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు నెలకొన్న క్రమంలో బెంగళూరులో ఉగాండాకు చెందిన మహిళకు ఈ వ్యాధి లక్షణాలు కన్పించాయి. దీంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆ మహిళ (28) ఈనెల 23న ఉగాండా నుంచి కెంపెగౌడ విమానాశ్రయంలో దిగారు. ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు అధికారులు స్క్రీనింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఆ మహిళలో ఈ వ్యాధికి సంబంధించి తేలికపాటి లక్షణాలను గుర్తించారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆమె శాంపిల్స్ సేకరించి, పరీక్షల కోసం పుణెళిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించారు. రెండు రోజుల్లో వీటి ఫలితాలు వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా.. ప్రస్తుతం ఆ మహిళ ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. కర్ణాటక ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి రిత్విక్ రంజన్‌పాండే దీనిపై మాట్లాడారు. ప్రస్తుతం ఆ మహిళ వైద్యాధికారుల పర్యవేక్షణలో ఉందన్నారు. ఆమెలో కన్పించిన లక్షణాలు ఎబోలాకు సంబంధించినవేనా.. కాదా అనే విషయంపై స్పష్టత ఇవ్వలేమన్నారు. ఈ సందర్భంగా సదరు మహిళలో ఒళ్లునొప్పులు, అలసట వంటి లక్షణాలను ఎయిర్‌పోర్టు సిబ్బంది గుర్తించారు. వెంటనే ఆమెను బెంగళూరు ఇందిరానగర్‌లోని ప్రభుత్వ అంటువ్యాధుల ఆస్పత్రికి తరలించి ఐసోలేట్ చేశారు. మహిళకు ఇప్పటివరకు ఎబోలా వ్యాధి నిర్ధారణ కానప్పటికీ ఆస్పత్రి సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఎబోలా నిర్ధారించేందుకు పరీక్ష నమూనాలను పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఔవి÷ఎ)కి తరలించారు. కాగా, మరో రెండు రోజుల్లో ఫలితాలు వెలువడే అవకాశం ఉంది.మరోవైపు భారతదేశంలో ఎబోలా వైరస్ వ్యాధి కేసులు నమోదు కాలేదని, ప్రయాణికురాలి పరిస్థితి నిలకడగానే ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. 'ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ఇటీవల ఎబోలా వైరస్ వ్యాప్తి చెందిన దృష్ట్యా భారత ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోంది' ఓ ప్రకటనలో పేర్కొంది.

# ఎబోలాకు రష్యన్ వ్యాక్సిన్

మాస్కో,మే27తెలంగాణ వీణ):

ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాప్తిపై ఆందోళన పెరుగుతున్న నేపథ్యంలో రష్యా కీలక ప్రకటన చేసింది. బుండిబుగ్యో ఎబోలాకు వ్యాక్సిన్ కనుగొన్నట్లు రష్యా ఆరోగ్య మంత్రి మురాష్కో పేర్కొన్నారు. దక్షిణాఫ్రికా లోని రష్యా దౌత్యకార్యాలయం ఈ మేరకు ఎక్స్‌లో ప్రకటన చేసింది. రష్యన్ శాస్త్రవేత్తలు కొత్త ఎబోలా స్ట్రెయిన్ కోసం విజయవంతమైన వ్యాక్సిన్‌ను కనుగొన్నట్లు తెలిపింది. ఇది బుండిబుగ్యో స్ట్రెయిన్ నుంచి రక్షణ కల్పిస్తుందని వెల్లడించింది.

# అట్టహాసంగా టిడిపి మహానాడు ప్రారంభం

### పార్టీ జెండా ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

### పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళి

### హాజరైన పార్టీ ప్రముఖులు, పొలిట్ బ్యూరో సభ్యులు

అమరావతి,మే27తెలంగాణ వీణ):



తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు-2026 వేడుకలు అమరావతిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరుకుని మహానాడు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. టీడీపీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ సీఎం నందమూరి తారక రామారావుకు నివాళు లు అర్పించారు. ఈసారి మహానాడును పూర్తిగా సాంకేతికత ఆధారంగా వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్లలో 1851 క్లస్టర్లను పార్టీ కేంద్ర కార్యాలయంతో అనుసంధానం చేశారు. ప్రతి నియోజకవర్గం నుంచి ఒక క్లస్టర్‌ను ÷ులినీ-చిజా కమ్యూనికేషన్ సిస్టమ్ ద్వారా నేరుగా అనుసంధానిస్తూ నాయకులు, కార్యకర్తలతో మమేకం కానున్నారు. కార్యక్రమాన్ని వీక్షించేందుకు ప్రతి క్లస్టర్‌లో భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది మహానాడు ప్రత్యేకంగా 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహిస్తున్నారు. మహిళా సాధికారత, పార్టీ నిర్మాణంలో మహిళల పాత్ర, సామాజిక సేవలో మహిళల భాగస్వామ్యంపై ప్రధానంగా చర్చలు జరగనున్నాయి. అదేవిధంగా 'కార్యకర్తే అధినేత, యువగళం, పేదల సేవలో టీడీపీ' వంటి అంశాలపై కూడా కీలక చర్చలు జరుగనున్నాయి. మహానాడులో మొత్తం 10 కీలక తీర్మానాలపై చర్చించి ఆమోదం తెలపనున్నారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ, రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధులు, పలువురు సీనియర్ నేతలు హాజరయ్యారు. ఇప్పటికే మహానాడు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన పార్టీ శ్రేణులు, పసుపు జెండాలతో కేంద్ర కార్యాలయాన్ని అలంకరించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ మహాసభలను పార్టీ శ్రేణులు 'పసుపు పండుగ'గా అభివర్ణిస్తున్నాయి. ఉదయం 10:40 గంటలకు చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ ప్రారంభ ఉపన్యాసం ఇచ్చారు. అనంతరం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ప్రసంగించారు. రాబోయే రాజకీయ వ్యూహాలు, ప్రభుత్వ పనితీరు, పార్టీ బలోపేతం, యువత, మహిళల పాత్రపై పలువురు నేతలు కీలక సందేశాలు ఇచ్చారు. మహానాడు-2026 ద్వారా పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశర ఇవ్వడంతో పాటు, గ్రామస్థాయి కార్యకర్తలతో ప్రత్యక్ష అనుసంధానం పెంచడంపై టీడీపీ హై కమాండ్ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.


# వేటకొడవళ్ల నుంచి గొడ్డళ్ల వరకు వైసిపి ప్రస్థానం

### ఐటి నుంచి క్వాంటం వరకు మారడం మన విధానం

### బోత్ ఆర్ నాట్ సేమ్. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్- మహానాడులో చంద్రబాబు ఉద్వేగ ప్రసంగం

అమరావతి,మే27తెలంగాణ వీణ):

మహానాడు వేదికగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఘాటు విమర్శలు చేశారు. 'వేట కొడవళ్ల నుంచి గొడ్డళ్లకు మారడం వైసీపీ విధానం... ఐటీ నుంచి క్వాంటం వరకు మారడం మన విధానం... బోత్ ఆర్ నాట్ సేమ్. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్' అంటూ వై సీ పీ పై తీవ్రస్థాయిలో



విరుచుకుపడ్డారు. గత ఐదేళ్లు రాష్ట్రం ఎదుర్కొన్న పరిస్థితులే 'క్రూయల్ మెంటాలిటీ'కి ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. ఏపీ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. లెగసీ వేస్ట్ క్లీన్ చేశామని... డోర్ టూ డోర్ గార్బేజ్ కలెక్షన్ చేస్తున్నామని తెలిపారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేశామని, ఆస్తుల భద్రత కోసం ప్రతి ఒక్కరికీ క్యూ ఆర్ కోడ్‌తో బ్లాక్‌చైన్ టెక్నాలజీ అమలు చేస్తున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ పరిణామాలు కూడా రాష్ట్రంపై ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. ఇరాన్‌లో యుద్ధం జరిగిందని... ఏపీలో గ్యాస్ సమస్య వచ్చిందని ప్రస్తావించారు. ఆక్వా, అరటికి రేట్లు పడిపోయాయని చెప్పారు. సంక్షేమాన్ని అవకాశంగా మార్చి ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తున్నామని వివరించారు. యువతకు కావాల్సింది గొడ్డలి వేటు కాదని... ఉద్యోగాలని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీ ముసుగులో 'గొడ్డలి పార్టీ' వచ్చిందని విమర్శించారు. 'ఐటీ నుంచి క్వాంటంకు మారడం మన నినాదం' అంటూ టెక్నాలజీ ఆధారిత అభివృద్ధిపైనే తమ దృష్టి అని తెలిపారు. పార్టీ కేడర్‌కు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నాయకులకు సూచించారు. కేడర్‌ను గౌరవంగా చూసుకోవాలని... ఏ నాయకుడైనా కేడర్‌ను ఇగ్నోర్ చేయడానికి వీల్లేదని హెచ్చరించారు. పోలింగ్ బూత్ స్థాయిలో ఉండే ప్రతి కార్యకర్త నాయకుడే... తయారు చేయాల్సింది అనుచరులను కాదు, నాయకులను అంటూ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి సంజీవని ఇచ్చాం... మైహెల్త్ యాప్ తీసుకొచ్చామని తెలిపారు. ప్రతి కార్యకర్త ఆరోగ్యాన్ని పార్టీ మానిటర్ చేస్తుందని అన్నారు. పార్టీ అధినేతగా కార్యకర్తల కుటుంబ సభ్యుల సర్వతోముఖాభివృద్ధికి కూడా తనదే బాధ్యత అని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. 'నాయకులను గౌరవిస్తాం... కానీ మీ పరిధిలో గెలవకపోతే మీకో దండం పెడతాం' అంటూ హెచ్చరించారు. మిత్రపక్షాలతో సమన్వయం కొనసాగించాలని సూచించారు. 'ఇగోలకు పోవద్దు... అహంకారం తగదు. మన కార్యకర్తకు ఇచ్చే గౌరవమే మనకు శ్రీరామరక్ష' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి

### మిత్రపక్షాలతో సఖ్యతతో మెలగాలి

### మహానాడులో చంద్రబాబు పిలుపు

అమరావతి,మే27తెలంగాణ వీణ):

స్థానిక ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని తెదేపా అధినేత చంద్రబాబు ఆదేశించారు. ఏ ఎన్నికలైనా గెలుపే ప్రధానమని స్పష్టంచేశారు. గెలుపే ధ్యేయంగా నేతలు, కార్యకర్తలు పని చేయాలి, ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ ముందుకు సాగాలన్నారు. ఎవరూ ఇగోలకు వెళ్లొద్దని చంద్రబాబు హితవు పలికారు. మిత్ర పక్షాలతో సఖ్యతతో, సమన్వయంతో ముందుకు వెళ్లామని దిశానిర్దేశరచేశారు. 2024 ఎన్నికల్లో సాధించిన విజయం మళ్లీ రిపీట్ అయ్యేలా అందరం మమేకం అవుదామన్నారు. స్పెషల్ రివిజన్‌లో భాగంగా ఓట్ల నమోదు విషయంలో లీడర్లు, కేడర్ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలుగుదేశం బలం బలగం కేడర్ అన్న చంద్రబాబు.. ఏదైనా పార్టీ ఫస్ట్, కేడరే ముందని తెలిపారు. నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఇక్కడ చదువుకున్న, శిక్షణ పొందిన నాయకులే అన్ని చోట్లా రాణిస్తున్నారని గుర్తుచేశారు. సోషల్ రీ ఇంజినీరింగ్ చేయటమే పార్టీ విధానమని తెలిపారు. అందరికీ అవకాశాలు కల్పించటమే పార్టీ లక్ష్యమని తెలిపారు. పార్టీ అధినేతగా.. పార్టీ కుటుంబసభ్యులైన కార్యకర్తల ఎంపవర్‌మెంట్ కోసం నిరంతరం పనిచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# దేశంలో 25శాతం పెట్టుబడులు ఎపికే

### రాజకీయాల్లో యువతకు పెద్దపీట వేస్తాం

### విశాఖ మహానాడు వేదికలో ఎంపి శ్రీభరత్

విశాఖపట్నం,మే27తెలంగాణ వీణ):

దేశంలో గత ఏడాది వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే వచ్చాయని విశాఖపట్నం లోక్‌సభ సభ్యుడు ఎం. భరత్ వెల్లడించారు. స్పీడ్ ఆఫ్ డ్యూయింగ్ బిజినెస్ నినాదంతో సక్సెస్ అయ్యామన్నారు. బుధవారం విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గంలోని 42, 43వ వార్డుల క్లస్టర్‌లో ఏర్పాటు చేసిన మహానాడు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ శ్రీభరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ.. 20, 25 ఏళ్ల లోపు యువతకు పబ్లిక్ పాలసీ, రాజకీయాల్లో పెద్దపీట వేస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మహిళా బిల్లు చట్టం అమలులోకి రావడం ఖాయమన్నారు. పార్టీలోకి పెద్ద ఎత్తున మహిళా శ్రేణులను తెలుగుదేశం పార్టీ ఆహ్వానిస్తోందని తెలిపారు.టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించటం శుభసూచకమని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. నారా లోకేష్ నాయకత్వంలో టీడీపీ మరింత బలంగా ముందుకు వెళ్లనుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 82 క్లస్టర్లు ఏర్పాటు చేశారు. ప్రతి క్లస్టర్‌లో మహానాడు ప్రత్యక్ష ప్రసారం వీక్షించేలా టీడీపీ నాయకులు, కార్యకర్తలు కోసం ప్రత్యేకంగా భారీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా1,850 క్లస్టర్లలో మహానాడు సమావేశాల నిర్వహిస్తున్నారు. విశాఖపట్నంలోని 81 క్లస్టర్లలో వర్చువల్‌గా నిర్వహించిన మహానాడులో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలుష్యకారక పరిశ్రమలపై చర్యలు తప్పవు

### తప్పదోవ పట్టించేలా ఎపి పేపర్ మిల్లు సమాచారం

### పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

రాజమండ్రి,మే27తెలంగాణ వీణ):

గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గోదావరి నదిలో కాలుష్యాన్ని నివారించేందుకు పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. పరిశ్రమలు ఇక్కడి వనరులను ఉపయోగించుకుని లాభాలు పొందుతున్నాయని, కానీ కాలుష్యంతో ప్రజల ప్రాణాలకు ముప్పు తెస్తే సహించేది లేదని మంత్రి హెచ్చరించారు. ఏపీ పేపర్ మిల్ యాజమాన్యం తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించిందని మంత్రి తెలిపారు. పరిశ్రమ నుంచి విడుదలైన రసాయనాల్లో పీహెచ్ స్థాయి 7 శాతం నమోదైనట్లు చెప్పారు. కలుషిత వ్యర్థాలను గోదావరిలో కలుపుతున్నారని, పరిశ్రమ యాజమాన్యం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. పరిశ్రమల నుంచి మురుగునీరు నేరుగా బయటకు వస్తే యజమానులను జైలుకు పంపిస్తామని, గోదావరిలో వ్యర్థాలు కలిపితే ఆ పరిశ్రమలకు తాళాలు వేస్తామని స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల కోసం రూ.8,500 కోట్ల బ్జడెట్‌తో ప్రతిపాదనలు సిద్ధం చేశామని మంత్రి వెల్లడించారు. యాత్రికుల కోసం టెంట్ సిటీలు, హోం స్టేలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. త్వరలోనే నంది నాటకోత్సవాలు కూడా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఏపీ పేపర్ మిల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఆ సంస్థకు రూ.13 కోట్ల పన్ను బకాయిలు ఉన్నాయని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

# టిడిపి మహానాడుకు రికార్డు స్థాయిలో స్పందన

### మహానాడులో పాల్గొన్న ఆరు లక్షల మంది

అమరావతి,మే27తెలంగాణ వీణ):

తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడుకు రికార్డు స్థాయిలో స్పందన లభించింది. హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించిన ఈ మహానాడులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్లస్టర్లతో పాటు తెలంగాణ, అండమాన్, ఇతర దేశాల నుంచి కూడా పెద్ద ఎత్తున కార్యకర్తలు వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. మొత్తం ఆరు లక్షల మంది కార్యకర్తలు మహానాడులో పాల్గొన్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని 1875 క్లస్టర్ల ద్వారా కార్యకర్తలు తమ ఐడీ కార్డులతో హాజరు నమోదు చేసుకున్నారని తెలిపారు. రామ్మోహన్ నాయుడు ఈ ప్రకటన చేయగానే మహానాడులో పాల్గొన్న నేతలు, కార్యకర్తలు హర్షధ్వానాలు చేశారు. ఒక ప్రాంతీయ పార్టీ హైబ్రిడ్ మోడ్‌లో మహానాడు నిర్వహించడం, లక్షలాది మంది వర్చువల్‌గా పాల్గొనడం రికార్డు అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# మహిళలకు టిడిపి పెద్దపీట

### పార్టీ పరంగా 33 శాతం రిజర్వేషన్లకు శ్రీకారం

### తీర్మానం ప్రతిపాదించిన వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్

అమరావతి,మే27తెలంగాణ వీణ):

మహానాడు వేదికగా టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ సంచలన ప్రతిపాదన చేశారు. పార్టీ పరంగా 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రతిపాదిస్తూ కీలక చర్చకు శ్రీకారం చుట్టారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత లోకేశ్ చేసిన ఈ ప్రతిపాదన రాష్ట్ర రాజకీయాల్లోనే కాక జాతీయస్థాయిలో కూడా ఆసక్తికర చర్చకు దారితీసింది. 2026 మహానాడును 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహించాలని టీడీపీ తీసుకున్న నిర్ణయానికి ఈ ప్రతిపాదన మరింత ప్రాధాన్యాన్ని తీసుకువచ్చింది. మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచడం, నిర్ణయాత్మక స్థానాల్లో వారికి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ నిర్ణయం ఉందని నాయకులు చెబుతున్నారు. మహిళా రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే అంశంతో సంబంధం లేకుండా పార్టీ అంతర్గత వ్యవస్థలోనే 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని లోకేశ్ ప్రతిపాదించడం విశేషంగా మారింది. రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా లోకేశ్ ప్రస్తావించారు. టీడీపీ భవిష్యత్తు కార్యాచరణలో మహిళలకు మరింత ప్రాధాన్యం కల్పించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. మహానాడు వేదికగా వచ్చిన ఈ ప్రతిపాదనపై రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ కొనసాగుతోంది.



# గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పుడు గమనిస్తుండాలి

### సొంత తల్లిని, చెల్లిని మెడపెట్టి గెంటేసిన చరిత్ర వారిది

### డీఎస్సీని అడ్డుకోవాలని వైసీపీ నేతలు చూశారు

### పదో తరగతి పేపర్ లీక్ చరిత్ర వారిదని మరచిపోవద్దు

### మహానాడులో వైసిపి తీరును ఎండగట్టిన లోకేశ్

అమరావతి,మే27తెలంగాణ వీణ):

గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పుడు గమనిస్తూ ఉండాలని.. జగన్ అండ్ కో డీఎస్సీపై చేసే కుట్రలను తిప్పి కొట్టాలని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత తల్లిని, చెల్లిని మెడపెట్టి గెంటేశారని ధ్వజమెత్తారు. జగన్ బాబాయి, మాజీ మంత్రి వివేకానందరెడ్డిని గొడ్డలితోనే కదా చంపారు... అందుకే వైసీపీని గొడ్డలి పార్టీ అని పిలుస్తున్నామని విమర్శించారు. గత మహానాడులో 6 శాసనాలు ప్రవేశపెట్టామని.... వీటిని మనం ఎప్పుడు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు వేడుకల్లో లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. డీఎస్సీని అడ్డుకోవాలని వైసీపీ నేతలు చూశారని ధ్వజమెత్తారు. 'నీది పదోతగరతి పేపర్ లీక్ చేసిన చరిత్ర.. నాది స్టాన్‌ఫర్డ్‌లో చదివిన చరిత్ర. బోత్ ఆర్ నాట్ సేమ్ బ్రదర్ సైకో. టీచర్లను మేము సింగపూర్ పంపిస్తే.. నువ్వు మద్యం షాపుల ముందు కాపలా పెట్టావ్' అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజం గడపదాటే లోపల అబద్ధం ప్రపంచాన్ని చుట్టేస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. టీడీపీలో సంస్కరణలు తీసుకురావడానికి ఎంతగానో పోరాడామని తెలిపారు. జిల్లాస్థాయి నుంచి పార్లమెంటరీ స్థాయికి పార్టీ ఎదుగుదలకు చాలా పోరాటం చేశామని చెప్పుకొచ్చారు. ఒక మండల పార్టీ అధ్యక్షురాలు శ్రీదేవిని, ధనుంజయ్‌లను పొలిట్‌బ్యూరోలోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల ఆందోళనలకు అనుమతి ఇస్తున్నామని తెలిపారు. ఎక్కడా కూడా గేట్లను తాళ్లతో కట్టలేదని తేల్చిచెప్పారు. చిన్నచిన్న సమస్యలు ఉండొచ్చని.. వాటిని నాలుగు గోడల మధ్య కూర్చుని పరిష్కరించుకోవాలని సూచించారు. 151 సీట్ల నుంచి 11 స్థానాలకు వైసీపీ ఎలా వచ్చిందో చూశామని.. ప్రజల దగ్గరకు టీడీపీ నేతలు వెళ్లాలని.. వారి సమస్యలు పరిష్కరించాలని మంత్రి నారా లోకేశ్ దిశానిర్దేశర చేశారు. ప్రభుత్వం కొనసాగింపు చాలా అవసరమని... అందరూ ఈ విషయాన్ని ఆలోచించాలని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 1983లో టీడీపీని ఎన్టీఆర్ అధికారంలోకి తీసుకువచ్చారని చెప్పారు. 1982లో ఏపీ, బిహార్ తలసరి ఆదాయం ఒకేలాగా ఉండేదని.... టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మార్పు తెచ్చిందని ప్రస్తావించారు. తెలుగుదేశం వరుసగా అధికారంలోకి వచ్చి ఉంటే రాష్ట్రం చాలా అభివృద్ధి చెంది ఉండేదని చెప్పుకొచ్చారు. ఏపీలో నమో అంటే నాయడు... మోదీ జోడీ అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు రాజమండ్రి జైల్లో ఉన్నప్పుడు తనకు అండగా పవన్ కల్యాణ్ నిలిచారని ప్రస్తావించారు. చంద్రబాబు జైలుకు వెళ్తున్నప్పుడు తొలిసారిగా పవన్ ఫోన్ చేశారని గుర్తుచేశారు. డబుల్ ఇంజిన్ బు÷-లలెట్ ట్రైన్ ఉండటంతోనే విశాఖ ఉక్కు, రైల్వేజోన్ సాధించామని తెలిపారు. కర్నూలుకు హైకోర్టు బెంచి తెస్తామని, రాయలసీమకు ÷టైర్ జెట్ పరిశ్రమ తీసుకువచ్చామని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.






## ట్రోలర్స్‌ను పెద్దగా పట్టించుకోను

### పెద్ది మూవీపై జగపతిబాబు

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. చిత్ర బృందం ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రమోషన్స్‌తో బిజీగా ఉండగా, ఇటీవల జరిగిన కొన్ని ఈవెంట్లలో రామ్ చరణ్ మాట్లాడిన తీరు సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. కొన్ని సందర్భాల్లో పేర్లు మర్చిపోవడం, బెంగళూరు ఈవెంట్‌లో కొద్దిగా కన్నడలో మాట్లాడటం వంటి అంశాలపై కొందరు సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు దిగారు. ఈ నేపథ్యంలో 'పెద్ది' చిత్రంలో అప్పలసూరి అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్న జగపతి బాబు తాజాగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రామ్ చరణ్‌పై జరుగుతున్న ట్రోలింగ్‌తో పాటు తనపై గతంలో వచ్చిన విమర్శలపైనా స్పందించారు. ట్రోలింగ్ చేసే వాళ్ల గురించి నేను పెద్దగా పట్టించుకోను. పనిలేని వాళ్లు ఎవ్వరినైనా కిందకి లాగాలనే ఉద్దేశంతో ఇలాంటి పనులు చేస్తుంటారు. చరణ్ ఈ సినిమా కోసం ఎంత కష్టపడ్డాడు, ఎన్ని గాయాలు అయ్యాయి, ఎంత శ్రమించాడు అనే విషయాలను పక్కనపెట్టి చిన్న విషయాలను పట్టుకుని పెద్దదిగా చేస్తున్నారని అన్నారు. అలాగే ఒక పెద్ద సినిమా ప్రమోషన్స్ సమయంలో హీరోలపై ఎంత ఒత్తిడి ఉంటుందో కూడా ఆయన వివరించారు. ఒకవైపు డబ్బింగ్ పనులు, మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్, సెన్సార్, థియేటర్ల వ్యవహారాలు.. ఇలా ఎన్నో బాధ్యతలు ఒకేసారి ఉంటాయి. ఆ ఒత్తిడిలో చిన్న చిన్న విషయాలు మర్చిపోవడం సహజం. నేను కూడా చాలా సందర్భాల్లో మర్చిపోతాను. అలాంటివాటిని పట్టుకుని ట్రోల్ చేయడం సరికాదు అని వ్యాఖ్యానించారు. ఇక తనపై గతంలో వచ్చిన ట్రోలింగ్‌పై కూడా ఆయన స్పందించారు. ఒక సీన్ కోసం నేను 70 లేదా 80 టేక్స్ తీసుకున్నానని సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. కానీ అందులో ఎలాంటి నిజం లేదు. ఎక్కువలో ఎక్కువ మూడు టేక్స్ తీసుకుని ఉంటాను. పూర్తిగా ఫేక్ సమాచారంతో ట్రోలింగ్ చేశారని స్పష్టం చేశారు.

## కమల్‌హాసన్‌ను కలిసిన భాగ్యశ్రీ భోర్సే

కోలీవుడ్ నటుడు శివ కార్తికేయన్ 'సెయాన్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కమల్ హాసన్ సొంత నిర్మాణసంస్థపై ఈ సినిమా రానుంది. ఇందులో హీరోయిన్‌గా నటిస్తోన్న భాగ్యశ్రీ బోర్సే తాజాగా కమల్‌ను కలిశారు. ఆయనతో దిగిన ఫొటోలను పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. డియర్ కమల్ హాసన్ సర్.. చిన్నప్పటినుంచి మిమ్మల్ని చూస్తూ పెరిగాను. ఇప్పుడు ఆ చిన్న అమ్మాయి మీ సినిమాలో నటిస్తోంది. మీరు నా తలపై చేయి వేసి ఆశీర్వదించిన క్షణాలను వర్ణించడానికి మాటలు సరిపోవు. మీరు గర్వపడేలా చేస్తానని ప్రామిస్ చేస్తున్నా అని భాగ్యశ్రీ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫోటో, ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'అమరన్' విజయం తర్వాత శివకార్తికేయన్.. కమల్‌హాసన్ సొంత నిర్మాణసంస్థలో చేస్తున్న రెండో చిత్రమిది. శివకుమార్ మురుగేశన్ తెరకెక్కిస్తున్నారు. 'ఇది గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమా. కుటుంబ ప్రేక్షకుల్ని అలరించే భావోద్వేగాలు, మాస్ యాక్షన్, వినోదాన్ని మిళితం చేసుకుని ఉంటుందని టీమ్ తెలిపింది. ఈ సినిమా అక్టోబరులో థియేటర్లలోకి రానుంది.

## పెద్ది మూవీ జపాన్‌లో విడుదల లేనట్లే

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన పాన్ ఇండియా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్దిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్న జపాన్ అభిమానులకు ఇప్పుడు ఊహించని షాక్ తగిలింది. మొదట్లో చిత్రబృందం పెద్ది సినిమాను భారతదేశంతో పాటు జపాన్‌లో కూడా అదే రోజున విడుదల చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. గతంలో ఆర్‌ఆర్‌ఆర్ సినిమా జపాన్‌లో భారీ విజయం సాధించడంతో అక్కడ రామ్‌చరణ్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ సినిమా ద్వారా ఆయన నటనకు జపాన్ ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించింది. దీంతో పెద్ది సినిమాను కూడా జపాన్‌లో ఒకేసారి విడుదల చేస్తే మంచి స్పందన వస్తుందని నిర్మాతలు భావించినట్లు తెలుస్తోంది. జపాన్ అభిమానులు కూడా ఈ వార్తతో ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అయితే విడుదలకు కొద్ది రోజుల ముందు చిత్రబృందం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కొన్ని అనివార్య కారణాల వల్ల జపాన్‌లో పెద్ది సేమ్ డే రిలీజ్‌ను నిలిపివేసినట్లు తెలుస్తోంది. దీంతో జూన్ 4న సినిమా అక్కడ విడుదల కాన్లటైంది. ఈ వార్తతో జపాన్‌లోని రామ్‌చరణ్ అభిమానులు తీవ్ర నిరాశకు గురైనట్లు తెలుస్తోంది. అలాగే అక్కడ నివసిస్తున్న భారతీయ ప్రేక్షకులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ అదే రోజు విడుదల జరిగి ఉంటే అంతర్జాతీయ బాక్సాఫీస్ వద్ద భారీ స్థాయిలో కలెక్షన్లు నమోదు అయ్యే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక పెద్ది చిత్రంలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు.



## సమ్మర్ హాలిడేస్ టీజర్ విడుదల

ఏ మిడిల్ క్లాస్ బయోపిక్'తో అందరికీ చేరువయ్యాడు నటుడు రోహన్. ఈ సమ్మర్‌లో మరోసారి నవ్వులు పంచేందుకు వచ్చేశాడు. రోహన్, అరుణ్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సమ్మర్ హాలీడేస్'. శ్రీకర్ నాయన్ తెరకెక్కిస్తున్నారు. జయసుధ, వాసుకీ ఆనంద్, రాజీవ్ కనకాల కీలకపాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్ర బృందం పంచుకుంది.




## మా ఊరి వాతావరణమే ఎల్లమ్మకు చేరువ చేసింది

బలగం వేణు దర్శకత్వం వహిస్తున్న ఎల్లమ్మలో హీరోగా దేవిశ్రీప్రసద్ నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పార్ట్ మొదలయ్యింది. తాను కథానాయకుడిగా 'ఎల్లమ్మ' సినిమాని చేయడానికి స్ఫూర్తినిచ్చిన విషయాల్ని ఓ వీడియోతో పంచుకున్నారు దేవిశ్రీప్రసాద్. సంగీత దర్శకుడిగా సుపరిచితమైన ఆయన కథానాయకుడిగా 'ఎల్లమ్మ' సినిమాతో తెరకు పరిచయం అవుతున్న సంగతి తెలిసిందే. వేణు ఎల్దండి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్ నిర్మిస్తున్నారు. తెలుగుతోపాటు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల దేవిశ్రీ ప్రసాద్ తన స్వగ్రామమైన వెదురుపాకని సందర్శించి, ఆ ఊరి జాతర వేడుకల్లో భాగమయ్యారు. అందుకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఆ వీడియోలో ఆయన మాట్లాడుతూ 'మా నాన్న జన్మించిన ఊరు వెదురుపాక. ప్రకృతి, గ్రామీణ జీవన సౌందర్యం గురించి తెలుసుకోవాలని మా నాన్న చిన్నప్పుడు మమ్మల్ని తరచూ చెన్నై నుంచి వెదురుపాక తీసుకొచ్చేవారు. మా మూలాలతో, మనుషులతో అనుబంధం కొనసాగాలని ఇక్కడే ఓ అందమైన ఇల్లు కూడా నిర్మించుకున్నాం. సంస్కృతి, జానపద కళలు, దైవత్వం ఎంత అందమైనవో నాకు నేర్పిన ఊరు ఇదే. ఆ అనుభూతులే నేను 'ఎల్లమ్మ' సినిమా చేయడానికి స్ఫూర్తినిచ్చాయన్నారు.



# తెలంగాణవీణ
నిజం నిర్భయంగా తెలుద్దాం..
గురువారం 28 మే 2026
www.epaper.telanganaveena.in



## టీ20 క్రికెట్ హిస్టరీలోనే సరికొత్త మైలురాయి

ఇండియన్ ప్రీమియర్ లీ 2026 క్వాలిఫయర్ 1 మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ రజత్ పతిదార్ హిస్టారికల్ పర్ఫార్మెన్స్ తో సరికొత్త చరిత్ర సృష్టించాడు. మంగళవారం గుజరాత్ టైటాన్స్ తో జరిగిన హై-వోల్టేజ్ పోరులో పాటిదార్ బౌండరీల వర్షం కురిపించాడు. ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 33 బంతుల్లోనే 5 ఫోర్లు, 9 భారీ సిక్సర్ల సాయంతో 93 పరుగులు చేసి నాటౌట్గా నిలిచాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్ ఆడే క్రమంలో ఆయన ఐపీఎల్ 2026 సీజన్ లో తన మొత్తం సిక్సర్ల సంఖ్యను 41 కి చేర్చాడు. ఈ అద్భుతమైన ఫీట్ ద్వారా ఒకే టీ20 టోర్నమెంట్లో అత్యధిక సిక్సర్లు బాదిన కెప్టెన్గా ప్రపంచ క్రికెట్ లోనే సరికొత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఒకే టీ20 సిరీస్ లేదా టోర్నమెంట్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన కెప్టెన్ రికార్డు గతంలో రాజస్థాన్ రాయల్స్ ప్రెసెంట్ కెప్టెన్ రియాన్ పరాగ్ పేరిట ఉండేది. 2023–24 డొమెస్టిక్ సీజన్ లో జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అస్సాం జట్టుకు కెప్టెన్గా వ్యవహరిస్తూ మొత్తం 40 సిక్సర్లను పరాగ్ సాధించాడు. తాజా మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ పై 9 సిక్సర్లు బాదడం ద్వారా రజత్ పతిదార్ ఆ మార్కును అధిగమించి 41 సిక్సర్లతో అగ్రస్థానానికి చేరుకున్నాడు. పతిదార్ బ్యాటింగ్ పవర్ చూసి స్టేడియంలోని ఫ్యాన్స్ అంతా ఫుల్ జోష్ లో మునిగిపోయారు.ఇక ఐపీఎల్ రికార్డుల విషయానికి వస్తే ఒకే ఐపీఎల్ సీజన్ లో కెప్టెన్గా అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు ఇప్పటివరకు శ్రేయస్ అయ్యర్ పేరిట ఉండేది. ఆయన ఐపీఎల్ 2025 సీజన్ లో పంజాబ్ కింగ్స్ జట్టుకు నాయకత్వం వహిస్తూ 39 సిక్సర్లు బాదాడు. గుజరాత్ టైటాన్స్ తో జరిగిన క్వాలిఫైయర్ 1 మ్యాచ్ ద్వారా పాటిదార్ ఆ రికార్డును ఈజీగా క్రాస్ చేశాడు. ఒక ఐపీఎల్ ఎడిషన్ లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఏకైక కెప్టెన్గా సరికొత్త మైలురాయిని సెట్ చేశాడు. కెప్టెన్సీ ప్రెజర్ ఉన్నప్పటికీ పతిదార్ ఆడిన ఇన్నింగ్స్ ఆర్సీబీని మెరుగైన స్థితిలో నిలిపింది.గుజరాత్ తో జరిగిన ఈ నాకౌట్ మ్యాచ్ లో పతిదార్ సిక్సర్ల విధ్వంసం అతడిని ఐపీఎల్ ఎలైట్ లిస్ట్ లో చేర్చింది. ఒకే మ్యాచ్ లో 9 సిక్సర్లు కొట్టడం ద్వారా ఐపీఎల్ లో ఒక ఇన్నింగ్స్ లో అత్యధిక సిక్సర్లు కొట్టిన వీరుల జాబితాలో విరాట్ కోహ్లీ, క్రిస్ గేల్, ఇషాన్ కిషన్ వంటి ప్లేయర్లను ఆయన వెనక్కి నెట్టారు. క్వాలిఫయర్ 1 లాంటి అత్యంత ఒత్తిడితో కూడిన మ్యాచ్ లో ఆర్సీబీ కెప్టెన్ చూపించిన ఈ అగ్రెసివ్ బ్యాటింగ్ శైలి జట్టుకు భారీ స్కోరు అందించడమే కాకుండా ఫైనల్ చేరాలనే నమ్మకాన్ని రెట్టింపు చేసింది.

## రాజా రణధీర్ కన్నుమూత



భారత మాజీ షూటర్, ఒలింపియన్ రణధీర్ సింగ్ (79) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రణధీర్ బుధవారం దిల్లీలోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. రణధీర్ మరణాన్ని నేషనల్ రైఫిల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కార్యదర్శి రాజీవ్ భాటియా ధ్రువీకరించారు. భారత క్రీడా రంగంలో రాజా రణధీర్? చెరగని ముద్ర వేశారు. ఆయన మరణంతో క్రీడా లోకం దిగ్భ్రాంత్రికి గురైంది. పంజాబ్‌లోని పాటియాలా రాజ కుటుంబంలో రణధీర్ సింగ్ జన్మించారు. ఆయనకు భార్య వినిత, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అందులో చిన్న కుమార్తె రాజేశ్వరి కూడా ఒక షూటర్ కావడం విశేషం. అయితే కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆరోగ్య సమస్యల కారణంగానే ఇటీవల ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా (రాజూా) అధ్యక్ష పదవికి ఆయన రాజీనామా చేశారు. ఇక బుధవారం దిల్లీలోని ఆయన నివాసంలోనే కన్నుమూశారు. రణధీర్ తన కెరీర్‌లో అనేక ప్రధాన మైలురాళ్లు సాధించారు. 1978 ఆసియా క్రీడల్లో ట్రాప్ ఈవెంట్‌లో అగ్రస్థానంలో నిలిచారు. దీంతో భారత్ తరఫున స్వర్ణ పతకం గెలిచిన భారత తొలి షూటర్‌గా రణధీర్ సింగ్ చరిత్ర సృష్టించారు. బ్యాంకాక్ వేదికగా జరిగిన ఈ క్రీడల్లో ట్రాప్ ఈవెంట్‌లో చరిత్రాత్మక స్వర్ణ పతకం గెలిచి దేశానికి గర్వకారణంగా నిలిచారు.ఆ తర్వాత క్రమంగా గొప్ప షూటర్లలో ఒకరిగా ఎదిగారు. ఆయన రికార్డు స్థాయిలో ఐదు ఒలింపిక్ క్రీడల్లో భారత్?కు ప్రాతినిధ్యం వహించారు. ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియాకు రణధీర్ 1991 నుంచి 2015 వరకు సెక్రటరీ జనరల్‌గా సేవలందించారు. ఇక 2024 సెప్టెంబర్‌లో దిల్లీలో జరిగిన ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా 44వ సర్వసభ్య సమావేశంలో రణధీర్ సింగ్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. దీంతో అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి భారతీయుడిగానూ నిలిచారు. ఈ పదవిలో రణధీర్ 2028 దాకా ఉండాల్సింది. అయితే, ఈ ఏడాది ప్రారంభంలో ఆరోగ్యం క్షీణించడం వల్ల ఆయన పదవికి రాజీనామా చేశారు. రణధీర్ సింగ్ భారత, ఆసియా క్రీడా సంస్థలలో వివిధ పరిపాలనా పదవులను కూడా నిర్వహించారు. ఆయన 1987 నుంచి 2012 వరకు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్‌గా పనిచేశారు. అదనంగా, రణధీర్ 2001 నుంచి 2014 వరకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ లో సభ్యుడిగా ఉన్నారు. రణధీర్ సింగ్ షూటింగ్ క్రీడల అభివృద్ధికి, ఒలింపిక్ ఉద్యమానికి అమూల్యమైన కృషి చేశారు. రణధీర్ విశిష్ట క్రీడా జీవితంలో 5 ఒలింపిక్ క్రీడలలో పాల్గొనడం, 1978లో బ్యాంకాక్‌లో జరిగిన ఆసియా క్రీడలలో ట్రాప్ ఈవెంట్‌లో స్వర్ణ పతకం సాధించడం వంటివి ఆయన కెరీర్?లో అత్యుత్తమ మైలురాళ్లు.

## వరల్డ్ రికార్డులు బద్దలు కొట్టిన రన్ మెషీన్

ఐపీఎల్ 2026 క్వాలిఫైయర్ 1 మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ విధ్వంసకర బ్యాటింగ్ తో రెచ్చిపోయాడు. ఈ మ్యాచ్ లో కోహ్లీ కేవలం 25 బంతుల్లోనే 1 సిక్స్, 5 ఫోర్ల సహాయంతో 43 పరుగులు సాధించాడు. ఈ ఇన్నింగ్స్ తో ఆయన ఐపీఎల్ 2026 సీజన్ లో 600 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఐపీఎల్ హిస్టరీలోనే వరుసగా నాలుగు సీజన్లలో 600 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన ఏకైక బ్యాటర్‌గా కోహ్లీ సరికొత్త రికార్డు సృష్టించాడు. అలాగే గుజరాత్ టైటాన్స్ పై 500 పరుగుల మార్కును దాటడం ద్వారా, ఐపీఎల్ లో ఎనిమిది వేర్వేరు జట్లపై 500 కంటే ఎక్కువ పరుగులు చేసిన ఫస్ట్ ప్లేయర్‌గా నిలిచాడు. ఈ సీజన్ లో ఇప్పటివరకు ఆడిన 15 ఇన్నింగ్స్ లో కోహ్లీ 50.00 యావరేజ్, 164.38 అద్భుతమైన స్ట్రైక్ రేట్ తో 600 పరుగులు చేశాడు. ఆయన ఐపీఎల్ కెరీర్ లో ఒక సీజన్ లో నమోదైన బెస్ట్ స్ట్రైక్ రేట్ ఇదే కావడం విశేషం. ఇందులో ఒక సెంచరీ, నాలుగు హాఫ్ సెంచరీలు ఉండగా బెస్ట్ స్కోరు 105లి పరుగులుగా ఉంది. 2022 సీజన్ లో కేవలం 341 పరుగులకే పరిమితమై ఫామ్ లేమితో ఇబ్బంది పడ్డ కోహ్లీ, ఆ తర్వాత టి20 క్రికెటర్ గా తనను తాను రీఇన్వెంట్ చేసుకున్న తీరు అసాధారణం. వయసు పెరుగుతున్నా, అంతర్జాతీయ టి20ల నుండి రిటైర్ అయినా ఐపీఎల్ లో ఆయన గ్రాఫ్ ఏమాత్రం తగ్గలేదు.కోహ్లీ కంబ్యాక్ జర్నీ 2023 సీజన్ లో 639 పరుగులతో గ్రాండ్‌గా స్టార్ట్ అయింది. ఆ ఏడాది రెండు సెంచరీలు, ఆరు హాఫ్ సెంచరీలతో టోర్నమెంట్‌లో ఫోర్త్ హైయెస్ట్ రన్ గెట్టర్‌గా నిలిచాడు. ఆ తర్వాత సీజన్ లో స్పిన్నర్లపై తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శిస్తూ ఏకంగా 741 పరుగులు సాధించి ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు. ఆ సీజన్ లో 38 సిక్సర్లు బాదడం విశేషం. ఇక గత సీజన్ లో ఆర్సీబీ టైటిల్ విన్నర్ గా నిలవడంలో కోహ్లీ కీలక పాత్ర పోషించాడు. కఠినమైన కండిషన్స్ లో అడాప్టబిలిటీ చూపిస్తూ 15 ఇన్నింగ్స్ లో 8 హాఫ్ సెంచరీలతో 657 పరుగులు చేసి టీమ్ ను ముందుండి నడిపించాడు.ఈ ప్రతిష్టాత్మక క్వాలిఫైయర్ 1 మ్యాచ్ లో టాస్ గెలిచిన గుజరాత్ టైటాన్స్ మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో ఆర్సీబీ 5 వికెట్లు 254 పరుగుల భారీ స్కోరు సాధించింది. క్వాలిఫయర్ మ్యాచ్ లో ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. రజత్ పతిదార్ కెప్టెన్ ఇన్నింగ్స్ (33 బంతుల్లో 93 నాటౌట్, 5 ఫోర్లు, 9 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. జాసన్ హోల్డర్, కగిసో రబాడ కు రెండేసి వికెట్లు దక్కాయి.

## వరుసగా రెండో సీజన్ లో ఫైనల్లోకి ఆర్సీబీ..



డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు అద్భుతం చేసింది. ఈ సీజన్ లో తొలిసారి ప్లే ఆఫ్స్ కు చేరిన జట్టుగా నిలిచిన ఆర్సీబీ.. తన రికార్డును నిలబెట్టుకుంటూ, ఫైనల్లోకి కూడా ప్రవేశించింది. ధర్మశాలలో మంగళవారం జరిగిన క్వాలిఫయర్ -1లో మాజీ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ పై 92 పరుగులతో ఘన విజయం సాధించి, వరుసగా రెండోసారి ఫైనల్లోకి ప్రవేశించింది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఆర్సీబీ 5 వికెట్లు 254 పరుగుల భారీ స్కోరు సాధించింది. క్వాలిఫయర్ మ్యాచ్ లో ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. రజత్ పతిదార్ కెప్టెన్ ఇన్నింగ్స్ (33 బంతుల్లో 93 నాటౌట్, 5 ఫోర్లు, 9 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. జాసన్ హోల్డర్, కగిసో రబాడ కు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం చేజింగ్ లో 19.3 ఓవర్లలో గుజరాత్ కేవలం 162 పరుగులకే ఆలౌటైంది. ఫినిషర్ రాహుల్ తెవాటియా సూపర్బ్ ఫిఫ్టీ (43 బంతుల్లో 68, 8 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచి, ఒంటరి పోరాటం చేశాడు బౌలర్లలో జేకబ్ డఫీ మూడు వికెట్లతో రాణించాడు. ఈ విజయంతో ఆర్సీబీ ఫైనల్ కు వెళ్లగా, జీటీ, క్వాలిఫయర్ 2కి పడిపోయింది. బుధవారం సన్ రైజర్స్ హైదరాబాద్ తో జరిగే మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ తలపడనుంది. ఈ మ్యాచ్ విజేతతో జీటీ తలపడుతుంది. ఇందులో గెలిచిన జట్టుతో ఫైనల్లో ఆర్సీబీ తలపడనుంది. భారీ టార్గెట్ తో బరిలోకి దిగిన గుజరాత్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగలింది. మూడు ఫోర్లు కొట్టి జోరు చూపించిన, ఆరెంజ్ క్యాప్ హోల్డర్, ఓపెనర్ సాయి సుదర్శన్ (14) ఆరంభంలోనే హిట్ వికెట్ గా ఔటయ్యాడు. ఆ తర్వాత క్రీజులో అసౌకర్యంగా కదిలిన కెప్టెన్ శుభమాన్ గిల్ (2)ను భువనేశ్వర్ కుమార్ బౌల్డ్ చేశాడు. ఈ దశలో జోస్ బట్లర్ (11 బంతుల్లో 29, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) ఎదురుదాడికి దిగడంతో జీటీ స్కోరు బోర్డు కాస్త పరుగులెత్తింది. తను రెండు కళ్లు చెదిరే సిక్సర్లు బాదాడు. అయితే కాసేపటికే తనను జోష్ హేజిల్ వుడ్ పెవిలియన్ కు పంపాడు. తర్వాతి ఓవర్లోనే నిశాంత్ సింధు (5) కూడా ఔట్ కావడంతో జీటీ పీకల్లోతు కష్టాల్లో పడింది. ఇక పవర్ ప్లేలో 51 పరుగులు సాధించి, టార్గెట్ కు చాలా దూరంగా జీటి ఇన్నింగ్స్ సాగింది. ఆ తర్వాత కూడా వరుస విరామాల్లో వికెట్లను జీటీ కోల్పోయింది. వాషింగ్టన్ సుందర్ (8), జాసన్ హోల్డర్ డకౌట్ అవడంతో జీటీ కోలుకోలేక పోయింది. మరోవైపు వరుసగా వికెట్లు పడుతున్నా, తెవాటియా.. ఎదురు దాడికి దిగాడు. ఎనిమిది ఫోర్లు, నాలుగు సిక్సర్లతో రెచ్చిపోయాడు. తొమ్మిదో వికెట్ కు మహ్మద్ సిరాజ్ (5) తో కలిసి 68 పరుగులు జోడించాడు. ఇందులో సింహభాగం పరుగులను తెవాటియానే సాధించాడు. ఈ క్రమంలో 33 బంతుల్లో అర్ధ సెంచరీని తెవాటియా పూర్తి చేసుకున్నాడు. కాసేపటికే తను ఔట్ కావడంతో జీటీ ఇన్నింగ్స్ ముగిసింది. ఓవరాల్ గా డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగి, ఆర్సీబీ వరుసగా రెండోసారి ఫైనల్లోకి దూసుకు పోవడంపై ఆ జట్టు ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ



రాజస్థాన్ రాయల్స్ చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీ మరో సంచలనం నమోదు చేశాడు. చండీగఢ్ వేదికగా సన్?రైజర్స్ హైదరాబాద్?తో జరుగుతున్న ఎలిమినేటర్ మ్యాచ్?లో 14ఏళ్ల రికార్డ్?ను బద్దలుకొట్టాడు. ఈ మ్యాచ్?లో తొలి నుంచే సిక్సర్లతో విరుచుకుపడ్డ వైభవ్ 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేశాడు. ఇందులో 8 సిక్స్?లు ఉండడం విశేషం. ఈ క్రమంలోనే ఐపీఎల్?లో సింగిల్ సీజన్?లో అత్యధిక సిక్స్?లు బాదిన బ్యాటర్?గా వైభవ్ తన పేరును రికార్డుల్లోకెక్కించుకున్నాడు. ఇప్పటిదాకా ఈ సీజన్?లో వైభవ్ 61లి సిక్స్?లు బాదాడు. దీంతో మాజీ క్రికెటర్ క్రిస్ గేల్ రికార్డ్ తుడిచిపెట్టుకుపోయింది. అతడు 2012 ఎడిషన్?లో 59 సిక్స్?లు కొట్టాడు. ప్రస్తుత సీజన్?లో వైభవ్ ఆ రికార్డును బ్రేక్ చేసి సరికొత్త రికార్డ్ సృష్టించాడు. ఇదే మ్యాచ్?లో క్రిస్ గేల్? పేరిట ఉన్న మరో రికార్డ్?ను కూడా వైభవ్ బ్రేక్ చేసేలా కనిపించాడు. హాఫ్ సెంచరీ తర్వాత ఆకాశమే హద్దుగా చెలరేగిన అతడు ఎడాపెడా ఫోర్లు, సిక్స్?లు బాదేశాడు. 28 బంతుల్లోనే 97 పరుగులు చేశాడు. దీంతో గేల్ పేరిట ఉన్న ఐపీఎల్? చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ (30 బంతుల్లో) రికార్డ్?ను బ్రేక్ చేస్తాడని అనుకున్నారంతా. వైభవ్ ఊపు చూస్తే చేసేలాగే కనిపించాడు. కానీ ప్రఫుల్ హింగే వేసిన ఓ చక్కటి బంతికి భారీ షాట్ ఆడబోయి ఫీల్డర్?కు చిక్కాడు. దీంతో 97 వ్యక్తిగత స్కోర్ వద్ద వైభవ్ పెవిలియన్?కు చేరాడు. ఈ ఇన్నింగ్స్?లో 5 ఫోర్లు, 12 సిక్స్?లు ఉన్నాయి. స్ట్రైక్ రేట్ 334.48 కావడం మరో విశేషం. రాజస్థాన్ ఇన్నింగ్స్ విషయానికొస్తే, తొలుత ధారాళంగా పరుగులిచ్చినా డెత్ ఓవర్లలో సన్?రైజర్స్ కట్టుదిట్టంగా బంతులేసింది. చివరి నాలుగు ఓవర్లలో 36 రన్స్? మాత్రమే ఇచ్చారు. ఇక 20 ఓవర్లలో రాజస్థాన్ 8వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. వైభవ్ (97)తోపాటు ధ్రువ్ జురెల్ (50) మెరుపు ఇన్నింగ్స్? ఆడాడు. రియాన్ పరాగ్ (26 పరుగులు) ఫర్వాలేదనిపించాడు. సన్?రైజర్స్ బౌలర్లలో ప్రఫుల్ హింగే 3, శివాంగ్ కుమార్, నితీశ్ కుమార్ రెడ్డి, ఇషాన్ మలింగ తలో వికెట్ పడగొట్టారు.

## అందుకే ప్రఫుల్ హింగేను తీసుకున్నాం: ప్యాట్ కమిన్స్



ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో జరుగుతున్న ఎలిమినేటర్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ూ=ు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అన్నాడు. తుది జట్టులో ఒక మార్పు చేశామని చెప్పిన ప్యాట్ కమిన్స్.. ప్రఫుల్ హింగే తుది జట్టులోకి వచ్చాడని చెప్పాడు. టీమ్ వ్యూహంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. ‘మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. ఫైనల్స్ ఆడిన అనుభవం ఈ మ్యాచ్‌లో ఉపయోగపడుతుందా? అంటే అవునని చెప్పలేను. కానీ ఆ అనుభవంతో కాస్త రిలాక్స్ అవ్వచ్చు. కానీ అత్యుత్తమ క్రికెట్ ఆడాల్సిందే. మేం మా జోరును కొనసాగించాలనుకుంటున్నాం. మేం మా వ్యూహాలను అమలు చేసే ప్రయత్నం చేస్తాం. మా సహజమైన బలాలపైనే ఆధారపడుతాం. తుది జట్టులో ఒక మార్పు చేశాం. ప్రఫుల్ హింగే తుది జట్టులోకి వచ్చాడు.టాస్ గెలిస్తే బౌలింగ్ ఎంచుకోవాలని ముందుగా ఏం అనుకోలేదు. ఇక్కడ ఛేజింగ్‌కు అనుకూలంగా ఉంటుందని ఈ నిర్ణయం తీసుకున్నాం. టాస్‌కు అంత ప్రాధాన్యత ఇవ్వలేదు. టాస్ ఓడినా మాకు జరిగే నష్టం ఏం ఉండేది కాదు. మేం బంతితో ఈ మ్యాచ్‌ను ప్రారంభించాలనుకుంటున్నాం.’అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు.మరోవైపు టాస్ గెలిస్తే ఏం ఎంచుకోవాలనే విషయంలో తాము కూడా గందరగోళంగా ఉన్నామని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ అన్నాడు. కానీ ముందుగా బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని చెప్పాడు. ‘ఈ మైదానంలో ఛేజింగ్ రికార్డ్ బాగుంది. ఆ రికార్డ్‌ను మార్చేందుకు ఇది మంచి సమయమని భావిస్తున్నా. ఈ మైదానంలో మాకు మంచి రికార్డు ఉంది. ఇక్కడ ఆడిన మూడు మ్యాచ్‌లకు మూడు గెలిచాం. ఇక్కడ లక్ష్యాలను ఛేదించడంతో పాటు డిఫెండ్ కూడా చేసుకున్నాం. ఈ సెంటిమెంట్‌ను అలానే కొనసాగించాలనుకుంటున్నాం.ఈ మ్యాచ్ ఆడటానికి నేను ఫిట్‌గా ఉన్నాను. తప్పక గెలవాల్సిన పరిస్థితి కాబట్టి కసిని పెంచవచ్చు. మ్యాచ్ గెలవడం మినహా మాకు మరో ఆప్షన్ లేదు. గెలుపు కోసం మా సాయశక్తులా ప్రయత్నిస్తాం. మా 100 శాతం పోరాడిన తర్వాత గెలిచినా.. ఓడినా సంతోషంగా ఉంటాను. విన్నింగ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగుతున్నాం.’అని రియాన్ పరాగ్ చెప్పుకొచ్చాడు.



## సీఎస్కే కోచ్‌గా ఎంఎస్ ధోనీ?

సీఎస్కేను 5 సార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిపిన లెజెండరీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ భవిష్యత్తుపై ఆ జట్టు సీఈవో కాశీ విశ్వనాథన్ సంచలన ప్రకటన చేశారు. మోకాలి గాయం కారణంగా ఎంఎస్ ధోనీ ఐపీఎల్ 2026 సీజన్లో ఒక్క మ్యాచ్‌లో కూడా స్టేడియంలోకి దిగలేకపోయాడు. దీంతో ధోనీ ఐపీఎల్ కెరీర్ ముగిసిపోయిందనే చర్చలు జోరందుకున్న తరుణంలో కాశీ విశ్వనాథన్ స్పందిస్తూ.. ధోనీ జట్టులో ఏ పాత్రలో ఉండాలనుకున్నా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అది పూర్తిగా ధోనీ వ్యక్తిగత నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు.ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథన్ మాట్లాడుతూ.. ధోనీ సీఎస్కే జట్టులోనే శాశ్వతంగా కొనసాగాలని తాము కోరుకుంటున్నట్లు వెల్లడించారు. “ధోనీ సీఎస్కేలో ఏ పాత్రలో ఉన్నా మేము సంతోషిస్తాం. ధోనీ ఆటగాడిగా ఉంటాడా, కోచ్‌గా మారతాడా లేదా మెంటార్‌గా సేవలందిస్తాడా అనేది పూర్తిగా ఆయన ఇష్టం. సీఎస్కేకు సంబంధించిన ఏ నిర్ణయమైనా ధోనీ అభిప్రాయం పైనే ఆధారపడి ఉంటుంది” అని సీఈఓ పేర్కొన్నారు. ధోనీ అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటించనప్పటికీ.. వచ్చే సీజన్ నాటికి ఎంఎస్ ధోనీ సీఎస్కే మేనేజ్‌మెంట్‌లో కీలక బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందనే ఊహాగానాలకు ఈ కామెంట్స్ మరింత బలాన్ని చేకూర్చాయి.ధోనీ తర్వాత సీఎస్కే సారథ్య బాధ్యతలు చేపట్టిన రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీపై వస్తున్న విమర్శలకు కాశీ విశ్వనాథన్ అడ్డుకట్ట వేశారు. “రుతురాజ్ దాదాపు మూడు, నాలుగు ఏళ్ల పాటు ధోనీని చాలా దగ్గరగా గమనించిన తర్వాతే కెప్టెన్సీని అందుకున్నాడు. ఎంఎస్ ధోనీ, కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్‌లు రుతురాజ్‌ను ఎంతో ప్రశాంతంగా ఉండే కెప్టెన్‌గా తీర్చిదిద్దారు. రాబోయే రోజుల్లో సీఎస్కేలోకి వచ్చే యువ క్రికెటర్లలో కూడా రుతురాజ్ ఇదే నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాడనే పూర్తి నమ్మకం మాకుంది” అని ఆయన వెల్లడించారు.ఈ ఐపీఎల్ 2026 సీజన్‌లో సీఎస్కే ప్రదర్శన అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. ధోనీ మైదానంలో లేకపోవడం జట్టుపై స్పష్టమైన ప్రభావాన్ని చూపింది. లీగ్ దశలో ఆడిన 14 మ్యాచ్‌లలో సీఎస్కే కేవలం 6 మ్యాచ్‌లలో మాత్రమే విజయం సాధించి, 12 పాయింట్లతో పట్టికలో 8వ స్థానానికి పరిమితమై ప్లేఆఫ్స్ రేసు నుంచి తప్పుకుంది. సీజన్ మధ్యలో జట్టు పుంజుకోవడానికి ప్రయత్నించినప్పటికీ.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోవడంతో లీగ్ దశలోనే సీఎస్కే ప్రయాణం ముగిసింది.


Edited & Printed by:Vulloju Srinivas Published & Owned by:Shabari Media HousePlot No. 596/B, Defence Colony Malkajgiri, Medchal District Telangana, India
RNI No.: TGTEL/25/A4103 Contact:Mobile: 9848588616 Email: vsrinivasetv@gmail.com